# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

బుధవారం, నవంబర్ 29, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు, రేపువిద్యాసంస్థలకు సెలవు

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 30వ తేదీన పోలింగ్ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు గురువారం అధికారిక సెలవు ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే, ఈనెల 29న పోలింగ్ కేంద్రాలుగా ఉండే పాఠశాలలకు జిల్లా కలెక్టర్లు సెలవు ఇవ్వాలని ఆదేశించారు. పోలింగ్ విధులకు హాజరయ్యే ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు కూడా వచ్చే నెల 1న పెయిడ్ హాలీడే ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.


## బీఆర్ఎస్‌పై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

### సైలెంట్ పీరియడ్‌లో ప్రచారంపై ఆందోళన

**న్యూఢిల్లీ:** సైలెంట్ పీరియడ్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గులాబీ చొక్కాలు వేసుకుని బయట తిరగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందని, ఇది ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుంది కాబట్టి దీనిపై దృష్టి సారించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. అభిషేక్ మను సింఘ్వీ మీడియాతో మాట్లాడారు. అధికార బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.



# ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలిప్పుడు?



### గజ్వేల్, వరంగల్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

**కాంగ్రెసోళ్లు పాత చరిత్ర మళ్లీ తెస్తామంటున్నారు**

**తెలంగాణ పిల్లలను చంపిన ఘనత ఆ పార్టీది**

**మీరు నన్ను సీఎంని చేస్తే ఆకాశం అంత కీర్తి వచ్చింది**

**తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్ వన్‌గా తెలంగాణ**

**సాగు నీరు, ఉచిత విద్యుత్‌తో 3 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి**

**నాకు పదవుల కాంక్ష లేదు..**

**రాష్ట్రాన్ని చక్కదిద్దాలన్నదే లక్ష్యమన్న కేసీఆర్**

**మనం ఏంటో 30వ తేదీన నిరూపించాలని విజ్ఞప్తి**

**వరంగల్/ సిద్దిపేట:** 'కాంగ్రెస్ గెలిస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలిప్పుడు? అప్పుడు ఏం సక్కదనం వెలగబెట్టారని పదేపదే ఆ పేరు ఉచ్చరిస్తున్నారు? ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ.. కాలిన కడుపులు, కాల్చివేతలు, కూల్చివేతలేగా. ఆ కష్టాలు మనకు అవసరమా? ఎన్‌కౌంటర్లు, రక్తపాతం, తెలంగాణ ఉద్యమ సమయంలో 1969లో 400 మంది కాల్చి వేత.. ఇవన్నీ మరిచిపోలేదు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లీ పాత చరిత్ర తెస్తామంటున్నారు. కానీ మనం ఏంటనేది 30వ తేదీన నిరూపించాలి..' అని సీఎం, బీఆర్ఎస్ అధినేత, పార్టీ గజ్వేల్ అభ్యర్థి కె.చంద్రశేఖర్‌రావు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం చివరిరోజు మంగళవారం గజ్వేల్‌లో, వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ ఆవరణలో నిర్వహించిన భారీ ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన మాట్లాడారు.

**కాంగ్రెస్ ఒరగబెట్టిందేమీ లేదు:** 'ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వందలాది మంది పిల్లలను, ఉద్యమకారులను పొట్టన బెట్టుకున్న ఘన చరిత్ర కాంగ్రెస్‌కు ఉంది. 1956లో తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా? ఆ తర్వాత నా ఆమరణ నిరాహార దీక్షతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం కావడం, 33 రాష్ట్రాలు మద్దతు లేఖలు ఇవ్వడంతో దిగొచ్చిన కేంద్రం తెలంగాణ ప్రకటన చేసింది. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకునేందుకు, హక్కులను పరిరక్షించుకునేందుకు. ఇందిరమ్మ రాజ్యం సక్కగా ఉంటే ఎన్టీఆర్ పార్టీ పెట్టి రూ.2కే కిలో బియ్యం ఎందుకు ఇయ్యాల్సి వచ్చింది? అప్పటివరకు రాష్ట్రం ఆకలి కడుపుతో ఉన్నందుకేగా? కాంగ్రెస్ గెలిచేది లేదు సచ్చేది లేదు. ఒక్క మెడికల్ కళాశాల, ఒక్క నవోదయను ఇవ్వని బీజేపీని మనం ఎందుకు నెత్తిన పెట్టుకోవాలి? రాష్ట్ర అభివృద్ధికి సాయం చేయని కేంద్రానికి మనం ఎందుకు సహకరించాలి?' అని కేసీఆర్ ప్రశ్నించారు.

**మీరు సీఎం చేస్తేనే నేను కష్టపడ్డా..:** 'గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి - 2వ పేజీలో



# గ్యారంటీలపై సంతకాలు

### హైదరాబాద్ కార్నర్ మీటింగుల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ

**కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజా సర్కార్ ఏర్పడుతుంది**

**ప్రజా సర్కార్ కోసం బీఆర్ఎస్‌ను ఓడించాలి**

**విద్వేషాలతో కూడిన దేశాన్ని తయారు చేశారు**

**బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మూడూ ఒకటే టీమ్**

**హైదరాబాద్, మల్కాజిగిరి, నాంపల్లి (హైదరాబాద్):** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాల అమలుపై మంత్రివర్గం సంతకాలు చేస్తుందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఓటేస్తే మళ్లీ దొరల సర్కారే ఏర్పడుతుందని, కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజల సర్కార్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రజా సర్కార్ కోసం బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. దేశంలో మత విద్వేషాలు లేకుండా చేసేందుకు ఢిల్లీలో నరేంద్ర మోదీని గద్దె దింపాలంటే, ముందుగా తెలంగాణలో కేసీఆర్‌ను ఓడించాలని అన్నారు. దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ విద్వేషాలను వ్యాప్తి చేస్తున్నాయని విమర్శించారు. మోదీ విద్వేషాలతో కూడిన భారతదేశాన్ని తయారు చేశారని, తాము ప్రేమతో కూడి దేశాన్ని కోరుకుంటున్నామని - మిగతా 2వ పేజీలో

## నేను రాలేకపోతున్నా... మీరు మార్పు తీసుకురండి

సోనియాగాంధీ వీడియో సందేశం

2





# అడ్డమైనోళ్లకు ఓటేస్తే బతుకులు ఖరాబ్

**మంచిగా కారు నడుపుతున్న డ్రైవర్‌ను ఎందుకు మార్చాలి?**

**ప్రతి కుటుంబానికి ఇల్లు మా లక్ష్యం**

**మోదీ పిరమైన ప్రధాని.. ధరలు పెంచి దగా చేసిండు**

**కామారెడ్డి, సిరిసిల్ల రోడ్‌షోలలో మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు**

**కామారెడ్డి/సిరిసిల్ల:** 'ముఖ్యమంత్రి కేసీఆర్ మూలాలు ఇక్కడే (కామారెడ్డి) ఉన్నాయి. అయినా తెలంగాణ తెచ్చిన కేసీఆర్ అందరికీ లోకలే. కానీ కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి వచ్చారు. బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి పక్క నియోజకవర్గం నుంచి వచ్చారు. అడ్డమైనోళ్లకు, చిటికెడంత లేనోడికి, సన్నాసులకు ఓటేస్తే బతుకులు ఖరాబైతయి'అని మంత్రి కె. తారక రామారావు వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రం, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలలో పాల్గొనడంతోపాటు సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో జాతీయ మీడియాతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు.

**కాంగ్రెస్ ఓ చెత్త పార్టీ...:** తెలంగాణలో మార్పు కావాలంటున్న కాంగ్రెస్ కొత్త పార్టీ కాదని, అదో చెత్త పార్టీ అని కేటీఆర్ విమర్శించారు. మంచిగా కారు (రాష్ట్రాన్ని) నడుపుతున్న డ్రైవర్ (కేసీఆర్)ను కాదని కాంగ్రెసోళ్లను నమ్మితే.. రాష్ట్రం అధోగతి పాలవుతుందని పేర్కొన్నారు.

**సిలిండర్ ధరను మోదీ రూ. 1,200కు పెంచిండు..**

'నరేంద్ర మోదీ ప్రియమైన ప్రధాన మంత్రి కాదు.. పిరమైన ప్రధాన మంత్రి. గ్యాస్ ధరను రూ. 400 నుంచి రూ. 1,200కు పెంచిండు. మోదీ పాలనలో పెట్రోల్, ఉప్పు, పప్పు, నూనె ధరలు ఆకాశాన్నంటాయి. సామాన్యుడు ఇబ్బంది పడాల్సి వస్తోంది. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాంగనే గ్యాస్ సిలిండర్ రూ. 400కే ఇవ్వబోతుండు'అని కేటీఆర్ తెలిపారు.

**బీడు భూములకు సాగునీటి కోసమే కేసీఆర్ తపన..:** కామారెడ్డిలో రైతుల భూములను గుంజుకుంటారని కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీ నాయకులు - 2వ పేజీలో



# తెలంగాణ తీర్పును దేశం గమనిస్తోంది

**అధికారంలోకి రాగానే రైతుబంధు ఇస్తాం: రేవంత్‌రెడ్డి**

**కామారెడ్డి:** 'కేసీఆర్ పాములాంటి వాడు. ఓటు వేశారో మిమ్మల్నే కాటు వేస్తాడు. కేసీఆర్‌ను నమ్మడం అంటే పాముకు పాలుపోసి పెంచినట్టే. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడుతుంది. పదో తేదీన రైతుబంధు సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేస్తాం'అని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు దోమకొండ, బీబీపేట మండల కేంద్రాల్లో రోడ్‌షోలు, కార్నర్ మీటింగుల్లో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ ఓడినా, గెలిచినా ఫాంహౌస్‌లోనే పడుకుంటాడని, కామారెడ్డి ప్రజల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకే తాను వచ్చానని ? - మిగతా 2వ పేజీలో

# కొత్తపల్లిలో ఉద్రిక్తత..!



**డబ్బు పంపిణీపై బీఆర్ఎస్-బీజేపీ ఘర్షణ**

**సంఘటనాస్థలికి బండి.. పోలీసులతో వాగ్వాదం**

**బీఆర్ఎస్ నేతలు డబ్బులు పంచుతున్నారు**

**ఇంత జరుగుతున్నా పోలీసులకు కనిపించడం లేదా**

**పోలీసులు, సీఎంపై బండి సంజయ్ ధ్వజం**

2లో



# కాంగ్రెస్ చేతికి వెళ్తే కుక్కలు చింపిన విస్తరే

**ఓటు కోసం తెలంగాణ ద్రోహులు వస్తుండ్రు**

**సిద్దిపేట రోడ్ షో, మద్దూరు సభల్లో మంత్రి హరీశ్‌రావు**

**సిద్దిపేట జోన్, మద్దూరు:** 'కొంతమంది దొంగలు, తెలంగాణ ద్రోహులు ఓటు కోసం బయల్దేరారు. కాంగ్రెస్ వాళ్లు ఎప్పుడైనా తెలంగాణ కోసం పోరాటం, రాజీనామాలు, దీక్షలు చేసిండ్రా? అన్నీ చేసింది కేసీఆర్. తెలంగాణ తెచ్చింది కేసీఆర్. కానీ ఇప్పుడు కుర్చీ మీద కూసోవడానికి వస్తుండ్రు. తప్పిపోయి రాష్ట్రం కాంగ్రెస్ చేతికి పోతే కుక్కలు చింపిన విస్తరే' అని మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ చేతుల్లో ఉంటేనే సురక్షితంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు కూడా లేదని విమర్శించారు. వాళ్లు ఎన్నికల సమయంలో తప్ప ఎప్పుడూ కనిపించరని, ఎన్నికలున్నా లేకున్నా ఐదేళ్లు తాను ప్రజల మధ్య ఉంటానని హరీశ్ హామీ ఇచ్చారు. కొందరు సిద్దిపేట అభివృద్ధి మీద విమర్శలు చేశారని, ఇక్కడి ప్రగతిని చూసి ఓర్వలేని వారికి, అభివృద్ధిని విమర్శించిన వారికి ఓటు రూపంలో సరైన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతిసారీ తన మెజార్టీ పెంచుతూ ఎంతో ప్రేమను అందించిన సిద్దిపేటకు తన జీవితం అంకితమని హరీశ్ వ్యాఖ్యానించారు.

**యూపీలో చెల్లని రూపాయి.. ఇక్కడ చెల్లుతుందా?:** "ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన ప్రియాంకాగాంధీ 6 నెలలు రాష్ట్రం మొత్తం పర్యటిస్తే అక్కడ కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు 2 అని గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో చెల్లని రూపాయి.. తెలంగాణలో చెల్లుతుందా"అని హరీశ్‌రావు ప్రశ్నించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా గనులు, భూగర్భ శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో 2.5 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, నవంబర్ 29, 2023

# నేను రాలేకపోతున్నా... మీరు మార్పు తీసుకురండి

**హైదరాబాద్/న్యూఢిల్లీ:** తెలంగాణలో మార్పు కావాలని, ఆ మార్పు కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ కోరారు. ఈ మేరకు తెలంగాణ ప్రజలనుద్దేశించి మంగళవారం ఓ వీడియో సందేశం పంపారు. 'ప్రియమైన సోదర సోదరీమణులకు నమస్కారం. నేను మీ దగ్గరకు రాలేకపోతున్నా. కానీ మీరు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. మీకు ఓ విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. తెలంగాణ అమరవీరుల కలలు నెరవేరడం చూడాలనుకుంటున్నా. మనందరం కలసి దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చాలి. మీ కలలు సాకా రం కావాలి. ఒక మంచి ప్రభుత్వం రావాలి. సోనియమ్మ అని పిలిచి మీరు నాకు చాలా గౌరవప్రదమైన అమ్మ స్థానం ఇచ్చారు. మీ ప్రేమాభిమానాలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలంగాణ సోదరులు, అమ్మలు, బిడ్డలందరికీ నా విన్నపం. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి. మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి. జై తెలంగాణ. జైహింద్.' అని ఆమె తన వీడియో సందేశంలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ చేతికి వెళ్తే కుక్కలు చింపిన విస్తరే

(మొదటి పేజీ తరువాయి)

వేస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 180 రోజులు గడిచినా ఒక్క నోటిఫికేషన్ వేయలేదని ఎద్దేవా చేశారు. ఇక్కడి నుంచి పోటీ చేస్తున్న రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుంది అంటున్నారు.. రైతులు ఆలోచించాలి.. రేవంత్‌రెడ్డి ఇవాళ టికెట్లు అమ్ముకున్నాడు. అధికారంలోకి తీసుకొస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటాడని ఆరోపించారు. 'సోనియాగాంధీని బలిదేవత అన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడేమే దేవత అంటున్నాడు.' ఏ ఎండకు ఆ గొడుగు పట్టే అతన్ని ప్రజలు నమ్మడం లేదనీ పోటీ చేస్తున్న రెండు చోట్లా ఓడిపోతున్నాడని హరీశ్ జోస్యం చెప్పారు.


## కాంగ్రెస్ ది బలుపు కాదు.. వాపు

### గెలిచి నిలిచేది బీఆర్ఎస్సే: 'ఎక్స్'లో హరీష్ రావు

**హైదరాబాద్:** కాంగ్రెస్ ది బలుపు కాదు వాపు అని ఆ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలు రుజువు చేశాయని మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి ఎన్నికల ప్రచారానికి ఎంత మంది పొలిటికల్ టూరిస్టులు వచ్చినా రాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్‌కే బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. తెలంగాణలో గెలిచి నిలిచేది బీఆర్ఎస్ మాత్రమేనని ప్రచార సరళి నిరూపించిందని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' లో పేర్కొన్నారు. ఈ నెల 30 న జరిగే పోలింగ్‌లో కేసీఆర్ పై తెలంగాణ ఏక పక్షంగా తన అభిమానాన్ని చాటుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మూడో సారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించి, కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసేందుకు తెలంగాణ ప్రజలు మానసికంగా సిద్ధమయ్యారని హరీశ్ పేర్కొన్నారు.

# గెలిపిస్తే విజయయాత్రకు వస్తా.. లేదంటే మా శవయాత్రకు రండి


## కమలాపూర్‌లో పాడి కౌశిక్‌రెడ్డి భావోద్వేగ ప్రసంగం




**కమలాపూర్:** 'ఎన్నికల్లో నన్ను గెలి పిస్తే విజయయాత్రకు వస్తా.. లేదంటే డిసెంబర్ 4న మీరే మా శవయాత్రకు రండి' అని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షోలో తన భార్య శాలిని, కూతురు శ్రీనిఖతో కలిసి ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. 'మమ్మల్ని ఓడగొడితే ముగ్గురం ఇక్కడే ఉరి తీసుకోవాల్నా' అని ప్రజలను ప్రశ్నించారు. తాను 15 ఏళ్లుగా మీ కళ్ల ముందు ఎదిగిన బిడ్డనని, మీ కష్టసుఖాల్లో తోడుంటున్నానని, తనను గెలిపించి సాదుకుంటారో? లేక సంపుకుంటారో? ఇక మీ ఇష్టమన్నారు. అయితే కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రత్యర్థి పార్టీలు భగ్గుమ న్నాయి. ఓటమి భయంతోనే కౌశిక్‌రెడ్డి ఇలాంటి బ్లాక్ మెయిలింగ్, బెదిరింపు రాజకీయా లకు పాల్పడుతున్నాడని, కౌశిక్‌రెడ్డిపై ఈసీ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ప్రజాగొంతుకనై ఉంటా!

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్:** ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటులో బీఎస్పీ పాత్ర కీలకం అవుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఐపీఎస్ అధికారిగా ఏడేళ్ల సర్వీస్‌ను వదులుకొని రాజకీయాల్లోకి వచ్చి ప్రజల గొంతుకగా మారిన తాను ఎన్నికల అనంతరం కూడా అదేవిధంగా ఉంటానని అన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో ఆయన మంగళవారం 'సాక్షి'తో మాట్లాడారు. రాష్ట్రంలోని 111 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న బీఎస్పీ అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టిపోటీ ఇస్తుందన్నారు. చాలా నియోజకవర్గాల్లో అనూహ్య విజయాలు సాధించబోతున్నామని చెప్పారు. అధికార బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీల ధనబలాన్ని తట్టుకొని బీఎస్పీ అభ్యర్థులు ధీటైన పోటీ ఇస్తున్నారని చెప్పారు. సిర్పూరులో తనతోపాటు చాలా జిల్లాల్లో బీఎస్పీ అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగుల పక్షాన నిలిచిన బీఎస్పీకి రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులు అండగా నిలిచారన్నారు. ఆదివాసీల పోడుభూముల కోసం పోరుబాట పట్టిన విషయాన్ని గుర్తుచేశారు. దళిత, గిరిజన, బీసీ వర్గాలతోపాటు ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రవర్ణాల కోసం రెండేళ్లుగా రాజకీయ పోరాటం సాగిస్తున్నానని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్నివర్గాల ప్రజలు అత్యధిక స్థానాల్లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించి ఆదరిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. గెలిచిన తరువాత ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించడంతోపాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యేందుకు, నిరుద్యోగులకు న్యాయం జరిగేందుకు పోరాడతానని చెప్పారు.



# ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలిప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తేనే నేను కష్టపడ్డా. తెలంగాణ ఆచరిస్తే.. దేశం అనుసరించే విధంగా తెలంగాణను తయారు చేసుకున్నాం. ఆకాశం అంత కీర్తి వచ్చింది. తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా నిలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు 30–40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే, రాష్ట్రం ఏర్పడ్డాక సాగు నీరు, ఉచిత విద్యుత్ అందించడం వలన 3 కోట్ల టన్నుల ధాన్యం పండుతోంది. ధరణి పోర్టల్ రాకముందు రైతు భూమిపై వీఆర్ఓ నుంచి సీసీఎల్ఏ అధికారుల వరకు 10 మందికి అధికారం ఉండేది. ఇప్పుడు రైతు బొటన వేలికి వారి భూమికి సంబంధించిన హక్కులు ఇచ్చాం. ధరణి ఉంది కాబట్టే ఎవరి భూమి వారికి ఉంది. లేకపోతే ఇబ్బంది ఉండేది. గత పాలకుల పరిపాలనను తలదన్నే విధంగా సంక్షేమ కార్యక్రమాల్లో అన్ని రాష్ట్రాల చేత భేష్ అనిపించుకుంటున్నాం. కాంగ్రెస్ రాజ్యంలో రూ.200 పింఛన్ ఇస్తే, ఇప్పుడు రూ.2 వేలు ఇస్తున్నాం. ఈ ఎన్నికల తర్వాత రూ.5 వేలు ఇవ్వబోతున్నాం. నెహ్రూ, ఇందిరమ్మ కాలంలో దళిత వర్గానికి మేలు చేస్తే ఇంత దరిద్రంలో ఉండేవారు కాదు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే దళితబంధును ఏర్పాటు చేశాం. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 3 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 80 లక్షల మందికి ఉచితంగా కంటి అద్దాలను అందించాం.

అమ్మఒడి వాహనాలు, కేసీఆర్ కిట్లు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మితో పేదింట్లో ఆర్థిక భారం తగ్గించాం. అన్ని వర్గాలకు పెద్దన్నగా నిలిచాం. హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదిద్దుకుంటోంది. ఒక్కరోజు కూడా కర్ఫ్యూ, మతకల్లోలాలు, గొడవలు లేని వాతావరణం ఉంది. కాంగ్రెస్ పార్టీ హయాంలో వరంగల్‌లో అజాంజాహీ మిల్లును మూసేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూములు అమ్ముకుంటే వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. వారికి తిరిగి ఉపాధి కల్పించేందుకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నాం..' అని సీఎం తెలిపారు.

### సరికొత్త చరిత్ర సృష్టిద్దాం

'నా వయసు ఫిబ్రవరిలో 70 ఏళ్లకు చేరుతుంది. పదవుల కాంక్ష లేదు.. తెలంగాణను సక్కదిద్దాలనే ఉంది. మనసు పెట్టి సంక్షేమం అందిస్తున్న బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి మూడవసారి పాలన తెచ్చుకుందాం. సరికొత్త చరిత్రను సృష్టిద్దాం. సమైక్యవాదులతో మనమంతా జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఎన్నికల్లో ఎవరో ఒకరు వచ్చి ఓటు వేయాలని అడుగుతారు. అభ్యర్థుల గుణగణాలు, గతంలో చేసిన అభివృద్ధి, ఇప్పుడు ఏం చేస్తారనే విషయాన్ని తెలుసుకోవాలి. 50 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనను బేరీజు వేసుకుని ఓట్లు వేయాలి..' అని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. సభల్లో మంత్రి సత్యవతి రాథోడ్, వరంగల్ పశ్చిమ, తూర్పు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ అభ్యర్థులు దాస్యం వినయభాస్కర్, నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, బండా ప్రకాష్, బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందరరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్యారంటీలపై సంతకాలు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. దేశంలో ప్రేమను పంచాలనే లక్ష్యంతోనే భారత్ జోడో యాత్ర చేశానని, ఈ సందర్భంగా ప్రజల కష్టాలను నేరుగా చూశానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన మంగళవారం.. హైదరాబాద్ నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని బజార్‌ఘాట్ చౌరస్తాలో, మల్కాజిగిరి ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగుల్లో రాహుల్ మాట్లాడారు.

**మోదీతో రాజీపడే ప్రసక్తే లేదు:** 'కాంగ్రెస్ పోరాటం కేవలం కాషాయం విద్వేషాలపైనే. మోదీతో రాజీ పడే ప్రసక్తే లేదు. బీజేపీకి బీఆర్ఎస్, ఎంఐఎం బీటీం కాకుంటే అవినీతిపరుడైన కేసీఆర్‌తో పాటు ఒవైసీపై ఒక్క కేసు, ఈడీ దాడులు ఎందుకు లేవు? మోదీ సర్కార్ తెచ్చిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు పలికింది. ఉత్త రాది, ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో మజ్లిస్ పార్టీకి కనీసం ఉనికి, ఒక్క ఓటు లేకున్నా బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకు ఎన్నికల బరిలో దిగుతుంది. మజ్లిస్ ఎక్కడ పోటీ చేయాలో కూడా బీజేపీ నిర్ణయి స్తోంది. కేవలం కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే మజ్లిస్ ఉద్దేశం. ఈ మూడూ ఒకటే టీమ్. కలిసే పనిచేస్తాయి..' అని రాహుల్ ధ్వజమెత్తారు.

**నేను, ప్రియాంక సైనికుల్లా ఉంటాం:** 'అధికారంలోకి వస్తే తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల నుంచి దోచుకున్నదంతా తిరిగి ప్రజల జేబులో వేస్తాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి చెందింది. హైదరాబాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు ప్రాజెక్టు ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే అందిస్తాం. విద్యార్థులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తాం..' అని హామీ ఇచ్చారు. ప్రజల తరఫున ఢిల్లీలో పోరాడడానికి తాను, సోదరి ప్రియాంక సైనికుల్లా ఉంటామని రాహుల్ చెప్పారు.

### అసలు ప్రభుత్వాన్ని చూపిస్తాం: ప్రియాంక

పది సంవత్సరాల తెలంగాణలో ప్రజలకు కేసీఆర్ ఇల్లు ఇచ్చారా? అని ప్రజలను ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. పదేళ్లు ఫాంహౌస్ పాలన కొనసాగిందని, ఆయన కుటుంబంలోని వారికి మంత్రి పదవులు వచ్చాయని విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తే అసలు ప్రభుత్వాన్ని చూపిస్తామని అన్నారు. మల్కాజిగిరి రోడ్‌షోలో బోనాలతో మహిళలు, కల్లు గీసే పనిముట్లతో గీత కార్మికులు, వలలు పట్టుకుని గంగపుత్రులు పాల్గొన్నారు. మూడు రంగుల జెండా పాటకు రాహుల్, ప్రియాంక, రేవంత్, హన్మంతరావు ఉత్సాహంగా నృత్యం చేశారు. కాగా జూబ్లీహిల్స్ యూసుఫ్‌గూడలో కార్యక్రమానంతరం అక్కడి నుంచి నాంపల్లి కార్నర్ మీటింగ్‌కు రాహుల్ ఆటోలో వచ్చారు. రాహుల్ తన ఆటోలో ప్రయాణించడం జీవితంలో మరిచిపోనంటూ ఆటో డ్రైవర్ అశోక్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లాత్, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, నాంపల్లి, జూబ్లీహిల్స్, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థులు ఫిరోజ్ ఖాన్, అజారుద్దీన్, మైనంపల్లి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డమైనోళ్లకు ఓటేస్తే బతుకులు ఖరాబ్

(మొదటి పేజీ తరువాయి)

చిల్లర ప్రచారం చేస్తున్నారని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఆ మాటలు మాట్లాడుతున్న వాళ్లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. 'కామారెడ్డిలో ఏమైనా లంకె బిందెలు ఉన్నయా 'అని ప్రశ్నించారు. ఎవడెవడో ఏదేదో మాట్లాడుతున్నారని, కామారెడ్డి ప్రాంతంలో బీడు వారిన భూములకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలనేది కేసీఆర్ తపన అని కేటీఆర్ పేర్కొన్నారు.

**90 శాతం పనులు చేశాం..:** 'సాధించాల్సిది ఇంకా ఉంది. అంతా అయిపోయిందని చెప్పట్లేదన్నారు. పొరపాట్లు జరగలేదని అనట్లేదు.. వాటిని సరిదిద్దుకుంటాం. వచ్చేసారి అన్నీ పూర్తి చేసుకుంటాం. నూటికి 90 శాతం పనులు చేశాం.. మరో 10 శాతం పనులు కూడా చేస్తాం. మాకంటే మెరుగైన వాళ్లు, మంచిగా పనిచేసేవాళ్లు ఎవరున్నారో ప్రజలు ఆలోచించాలి'అని కేటీఆర్ కోరారు.

**కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం... :** దక్షిణాదిలో వరుసగా మూడోసారి సీఎంగా కేసీఆర్ అరుదైన ఘనత సాధించబోతున్నారని, పూర్తి విశ్వాసంతో ఈ మాట చెబుతున్నానని.. ఈ ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దేనని కేటీఆర్ జోస్యం చెప్పారు. 'కేసీఆర్ గెలుసుడు పక్కానే. భారీ మెజారిటీతో గెలవాలంటే దమ్ము జూపాలె.. దుమ్ములేపాలె'అని



ఆయన ప్రజలు, పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మతం పేరుతో బీజేపీ, కులం పేరుతో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తున్నాయని, కులం, మతం తిండిపెట్టవన్న విషయాన్ని గుర్తించి మానవత్వం ఉన్న కేసీఆర్‌కు ఓటేయాలని కోరారు. మహిళల కోసం కేసీఆర్ పడుతున్న తపనను గుర్తించి మహిళలు ఏకపక్షంగా ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో వచ్చే మాయామశ్చీంద్రగాళ్లను, ఫేక్ న్యూస్‌లు, ఫేక్ ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. తెలంగాణలో ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టివ్వడమే తమ లక్ష్యమని, సంపూర్ణ అక్షరాస్యతతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తామన్నారు.

# తెలంగాణ తీర్పును దేశం గమనిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ డబుల్ బెడ్రూంలు ఎంతమందికి ఇచ్చాడని, నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించారు. గజ్వేల్‌ను వదిలి సిద్దిపేటకో, సిరిసిల్లకో పోకుండా కామారెడ్డికి రావడంలోనే మతలబు ఉందన్నారు. మాస్టర్ ప్లాన్‌ను తాత్కాలికంగా రద్దు చేసినా, ఎన్నికల తరువాత మళ్లీ తెర పైకి తెచ్చి భూములను లాక్కుంటారని వివరించారు. తెలంగాణ దశ, దిశను మార్చే తీర్పును దేశమంతా గమనిస్తోందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఓటుకు రూ.పది వేలు ఇచ్చి, రూ.పదివేల కోట్ల విలువైన భూములు లాక్కుంటారని ఆరోపించారు.

**వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం....:** పదేళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి వైశ్యులను మోసం చేశాడని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తుందని రేవంత్ చెప్పారు. గల్ఫ్ కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి వారికి అండగా ఉంటామని, కామారెడ్డిలో పరిశ్రమల కారిడార్‌ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు.

# కొత్తపల్లిలో ఉద్రిక్తత..!

**కరీంనగర్ రూరల్, నవంబరు 28:** డబ్బు పంపిణీ ఆరోపణలతో బీఆర్ఎస్, బీజేపీ నేతలు వాగ్వాదానికి దిగడంతో.. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలో మంగళవారం రాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరువర్గాలు ఘర్షణ పడడంతో.. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ అక్కడికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నేతలు డబ్బులను పంపిణీ చేస్తే.. ఏం చేస్తున్నారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో.. కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్–బీజేపీ నాయకులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేసి.. అక్కడి నుంచి పంపించారు. ఆ తర్వాత బండి సంజయ్ తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి.. తనను ఓడించేందుకు ఇంతలా దిగజారాలా? అంటూ మండిపడ్డారు. "కరీంనగర్ పోలీసు కమిషనర్ నిజాయతీపరుడే. కానీ, కొందరు పోలీసులు, రిటైర్డ్ అధికారులు బీఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు.

# అధికార అహంకారాన్ని ఓడిద్దాం..
# ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, సత్యం శ్రీరంగం
- బాలానగర్ లో 1000 బైక్‌లతో ర్యాలీ..



కూకట్‌పల్లి : నవంబర్ 28(వాయిస్ టుడే) అసెంబ్లీ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో 1000 కి పైగా బైక్ లతో ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ కాంగ్రెస్ వస్తున్న ఆదరణ చూస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనబడుతుందని కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మరియు 1000 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ ఓల్డ్ బోయిన్ పల్లి నుంచి ప్రారంభమై బాలానగర్ మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ అధికార అహంకారాన్ని ఓడించి, ఆత్మ గౌరవాన్ని గెలిపించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసిందని గుర్తుచేసారు. నిరుద్యోగులను రోడ్డున పడేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. భవిష్యత్ ను కాపాడే కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. కూకట్ పల్లి ప్రజలందరూ ఏదైతే కోరుకుంటున్నారో ఆ ఆశలు నెరవేరబోతున్నాయని, కూకట్ పల్లి ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయబోతున్నామని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి, పీసీసీ సెక్రటరీ గాలి బాలాజీ, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మైనారిటీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 28) : ఈరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనారిటీ ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి కృషిచేసిన టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ జామియాత్ ఉలామా – ఈ –హింద్ సంస్థ తమ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ మైనారిటీల అభ్యున్నతి, సంక్షేమం కోసం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల సంఖ్య పెంపు, షాదీ ముబారక్, రంజాన్ తోఫా, విదేశాల్లో చదివే మైనార్టీ విద్యార్థుల కోసం ఇరవై లక్షల రూపాయల స్కాలర్షిప్ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.

మైనారిటీల అభ్యున్నతి, సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీని మరోమారు మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జామియాత్ ఉలామా – ఈ –హింద్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షకీల్, మౌలానా అబ్రార్ అహ్మద్, ఉపాధ్యక్షులు మౌలానాలు నయీమ్ సాబ్, సభ్యులు తాషారిక్ ఆలం, తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదు.. మధుయాష్కి గౌడ్ గెలుపు తథ్యం

విలేకరుల సమావేశంలో సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్



ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ విజయఢంకా మోగించడం ఖాయమని తెలంగాణ ప్రదేశ్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మిద్దెల జితేందర్ మాట్లాడారు. ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. సుధీర్ రెడ్డిని రెండు పర్యాయాలు కార్పొరేటర్ గా, ఒకసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని, అభివృద్ధి పేరుతో ఆయన అధికార పార్టీ బీఆర్ఎస్ లో చేరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పార్టీని ఒక్కరోజు విమర్శించని సుధీర్ రెడ్డి, పార్టీ మారగానే కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదని ఆయన హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కిగౌడ్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




## కూన శ్రీశైలం గౌడ్ గెలవాలని భీమవరంలో అభిమానుల ప్రత్యేక పూజలు..

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 28) : కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలని భీమవరంలోని మావుళ్లమ్మ తల్లి ఆలయంలో, భీమవరంలోని ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. మావుళ్ళమ్మ తల్లికి నూటొక్క కొబ్బరికాయలు కొట్టి, శ్రీశైలం గౌడ్ భారీ మెజారిటీ తో గెలవాలని కోరుకున్నారు.

## కోట్లాది రూపాయలతో ఉడాయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

వారికి అధికార పార్టీ నేతల అండదండాలు

బాధితులకు న్యాయం చేయాలి

విలేకరుల సమావేశంలో మహిళా ధన్ సమ్మేళన్ ప్రతినిధులు



ఎల్బీనగర్, వాయిస్ టుడే: అధిక వడ్డీ పేరుతో వందలాదిమంది మహిళల వద్ద కోట్లాది రూపాయలను వసూలు చేసి ఉడాయించిన చెవుల స్వర్ణలత, సువర్ణ రెడ్డిలపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బాధిత మహిళలకు న్యాయం చేయాలని మహిళా ధన్ సమ్మేళన్ ప్రతినిధులు స్వర్ణ, మంజుల డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికార పార్టీకి చెందిన కొందరు నేతల అండదండలతో స్వర్ణలత, సువర్ణ రెడ్డి, శ్రీకాంత్ లు ఒక ముఠాగా ఏర్పడి అమాయక మహిళల వద్ద కోట్లాది రూపాయలను వసూలు చేసి పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళలతో పరిచయాలు పెంచుకొని అధిక వడ్డీ ఆశ చూపి వారి నుండి కోట్లాది రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. వీరికి అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల అండదండలు ఉన్నాయని, తాము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందన్న ఉద్దేశంతో ఇలాంటి మోసాలకు పాల్పడ్డారని అన్నారు. ఈ విషయమై గతంలో అధికార పార్టీకి చెందిన నేతలను కలిసే ప్రయత్నం చేసినా తమకు కలిసేందుకు అనుమతి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికార పార్టీకి చెందిన కొందరు నేతల అండదండలతో స్వర్ణలత, సువర్ణ రెడ్డి, శ్రీకాంత్ లు ఒక ముఠాగా ఏర్పడి అమాయక మహిళల వద్ద కోట్లాది రూపాయలను వసూలు చేసి పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళలతో పరిచయాలు పెంచుకొని అధిక వడ్డీ ఆశ చూపి వారి నుండి కోట్లాది రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు.

తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా మోసం చేసిన వారికే వత్తాసు పలుకుతున్నారని అన్నారు. డబ్బులు కట్టి మోసపోయిన బాధిత మహిళల విషయమై ప్రభుత్వం చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా ధన్ సమ్మేళన్ ప్రతినిధులు మాధవి, రజిని, పార్వతమ్మ, బిందు, రత్న, పద్మ కవిత, అధిక సంఖ్యలో బాధిత మహిళలు ఉన్నారు.





## ప్రేమ్ కుమార్ ను గెలిపించండి.. అండగా ఉంటాం..

- బాలానగర్ లో పవన్ కళ్యాణ్ రోడ్ షో
- ప్రజా గాయకుడి గద్దర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

కూకట్ పల్లి : నవంబర్ 28 (వాయిస్ టుడే) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని బిజెపి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను బలపరుస్తూ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మంగళవారం రోడ్ షో, భారీర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ర్యాలీ బాలానగర్ చౌరస్తా నుండి న్యూ బోయిన్ పల్లి క్రాస్, బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్, ఓల్డ్ బోయిన్ పల్లి చెక్ పోస్ట్, హస్మాత్ పేట బస్ స్టాప్, అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం బోయిన్ పల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర రోడ్ షో లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను గెలిపించాలని, ప్రేమ కుమార్ విజయం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను మార్పు సృష్టిస్తుందని ఆయన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న జనసైనికులు అందరికీ అండగా ఉంటానని, నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ జనసేన పార్టీకి ఓటు వేసి ప్రేమ కుమార్ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసి అధ్యక్షులు నాదెండ్ల మనోహర్, మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, జనసేన పార్టీ గ్రేటర్ అధ్యక్షులు రాజలింగం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కళ్యాణం శ్రీనివాసరావు, బాబీ, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ కు రక్షణ కవచంలా పనిచేస్తా

- పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పని చేశా
- మోడీ ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ మద్దతుతో బిజెపి జండా ఎగరడం ఖాయం
- బిజెపి గెలుపుని ఎవరు అడ్డుకోలేరు: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 28) : ప్రచారంలో చివరి రోజు బిజెపి దూకుడు కొనసాగించింది. నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, కొంపల్లిలలో కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఎన్నికలలో తనను గెలిపిస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ఒక రక్షణ కవచం లాగా పని చేస్తానని, పదవులు ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజల్లోనే ఉన్నానని.. ప్రజల కోసమే పని చేశానని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన 30 రోజుల్లోనే కొంపల్లి మున్సిపాలిటీలో పరిధిలో పన్ను తగ్గించడానికి కృషి చేస్తానని కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి మున్సిపాలిటీలోని రోడ్లు, డ్రైనేజీ లైన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అన్నారు. అనంతరం జీడిమెట్లలోనే హమాలీ వర్కర్ అసోసియేషన్ తో సమావేశమై.... రోజు కూలీల భద్రత కోసం ప్రత్యేక సంక్షేమ సంఘం ఏర్పాటు చేస్తానని షాపూర్ నగర్ పరిధిలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ ని ఆధునికరించి.. ఆరోగ్య భీమా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల్లో బిజెపికి నమ్మకం పెరిగిందని నరేంద్ర మోడీ ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ అండదండలతో కుత్బుల్లాపూర్ లో బిజెపి గెలవడం ఖాయమని తమ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు.

**బిజెపికి మద్దతుగా నియోజకవర్గంలో బైక్ ర్యాలీలు....**

బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా.. జనసైనికులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గం అంతా బైక్ ర్యాలీలు చేపట్టారు. బిజెపికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు.




## కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కి మద్దతుగా ఆటో ర్యాలీ



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 28) : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కి మద్దతుగా సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ లోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆటో ర్యాలీ ఏర్పాటు చేశారు. కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం చివరి రోజున ఇంటింటికి ఎన్నికల ప్రచారం తో పాటు ఆటో ర్యాలీ నిర్వహించి, ప్రజలను తమ సమస్యలు అడిగి తెలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకొని రాభోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి కొలన్ హన్మంత్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, టిడిపి అభిమానులు, కేఎస్ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి : ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 28) : ఈరోజు ఉదయం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన చేరికల కార్యక్రమంలో 127 – డివిజన్ సీనియర్ నాయకులు, పంచశీల కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద మక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కాలనీలల్లో, బస్తీలలో కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు కల్పించామన్నారు. అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడో నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రచారం



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 28) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపి వివేకానంద గౌడ్ కు మద్దతుగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి భారీ మేజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ధర్మారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, నవీన్, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ బైక్ ర్యాలీని నిర్వహించిన బండారి లక్ష్మారెడ్డి

## ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని హామి...



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లూ తిరుగుతూ స్థానికులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, చేయబోయే పనులను వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల ఇంఛార్జి, రావుల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా 6 వేల బైక్ లతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచారానికి చివరిరోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏఎస్ రావు నగర్ నుంచి మొదలైన ర్యాలీ ఈసిఐఎల్, కాప్రా, మీర్పేట్ హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్ వరకు సాగింది. ఈ భారీ బైక్ ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది. ఉప్పల్ నియోజకవర్గం రహదారులన్నీ బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయం అయ్యాయి, జై తెలంగాణ జై కేసీఆర్ కారు గుర్తుకు మన ఓటు నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ పార్టీ పాటలతో డిజె సౌండ్ లో పార్టీ శ్రేణులు అంతా కూడా డాన్సులతో సందడి చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని, పిలుపు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటు లో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. గెలిచిన తర్వాత మీ అందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకుంటానని నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి లక్ష్మారెడ్డి మాట్లాడారు. టికెట్ అనౌన్స్మెంట్ అయినా రోజు నుండి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరో మూడు రోజులు అదే స్ఫూర్తితో పోలింగ్ రోజు చివరి ఓటు కూడా పడేంతవరకు పార్టీ శ్రేణులంతా కూడా బీఆర్ఎస్ సైనికులై గులాబీ దళం గుబాళింపు ఉప్పల్ నియోజకవర్గం అంతా వ్యాపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సమన్వయంతో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఎంబిసి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు,పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## చివరి రోజు విస్తృతంగా ప్రచారం



జూబ్లీహిల్స్ నవంబర్ 28 (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి శ్రీలంకల దీపక్ రెడ్డి ఎన్నికల ప్రచారం చివరోజు కావడంతో నియోజకవర్గంలో బైక్ ర్యాలీ ద్వారా ప్రస్తుతంగా పర్యటించారు బైక్ ర్యాలీ సైట్ 3 ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై నియోజకవర్గంలో నలుమూలల అన్ని డివిజన్లో బైక్ ర్యాలీ నిర్వహించి తనకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు దీపక్ రెడ్డి, ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బంగారు ప్రశాంత్, కుంభాల గంగరాజు, ప్రేమ్ కుమార్, కోలను సత్యనారాయణ, చిన్న శీను, దర్శన నాగేశ్వరరావు, అట్లూరి రామకృష్ణ, బరి గెల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, బిజెపి డివిజన్ అధ్యక్షులు కొత్త వెంకటేష్, నంది కాశి విజయకుమార్, శివకుమార్, మోహన్, రాజేష్, కనకరాజు, హరీష్ యాదవ్, మహిళా నాయకురాలు ప్రమీల, కళ, చింటూ, సుప్రియ గౌడ్, అనంతలక్ష్మి, కత్తి కృష్ణ, వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ యొక్క ర్యాలీలో పాల్గొన్నారు.

## లోడు తో వస్తున్న లారీని దగ్ధం చేసిన మావోయిస్టులు



కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వద్ది పేట-పుసుగుప్ప ప్రధాన రహదారిపై ధాన్యం లోడు తో చర్ల కు వస్తున్న లారీ ని దగ్ధం చేసిన మావోయిస్టులు. లారీ నంబర్ AP 37 TB 6568 నంబర్ గల ఈ లారీని మావోయిస్టులు తగలపెట్టారు. ఈ లారీ చర్ల మండలం కి చెందిన వ్యక్తి ది గా సమాచారం. మరో రెండు రోజు లో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న క్రమం లో ఇలా జరగడం తో అలెర్ట్ అయిన పోలీస్ వర్గాలు దీనికి సంబందించిన పూర్తి సమాచారం తెలియాల్సి వుంది.

## ఓటరులో చైతన్యం పెంచేందుకే ఫ్లాగ్ మార్చ్




భద్రాచలం: మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గం లో ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా.. వారిలో మనో ధైర్యం నింపేందుకు భద్రాచలం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, 141 బెటాలియన్ కి చెందిన సీఆర్పీఎఫ్ బలగాలతో మంగళవారం భద్రాచలం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం నుంచి పట్టణం లోని ప్రధాన కూడళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పంకజ్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం నింపి ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీలుగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మావోయిస్టులు, ఇతర అసాంఘిక శక్తులు ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా నిరుత్సాహపరిచే అవకాశం ఉన్నందున, ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ ఎన్నిక ప్రక్రియ పట్ల విశ్వాసం, నైతికతను పెంచుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కచ్చితంగా మంచి అభిప్రాయాన్ని కలిగిస్తుందని, పోలింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని, ఎన్నిక ప్రక్రియ పట్ల సానుకూల సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ ఐ లు మధుప్రసాద్, పి వీ ఎన్ రావు, విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, అదనపు ఎస్ఐ లు హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోమ్ గార్డులు పాల్గొన్నారు.

## భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి గెలుపు కోసం ప్రచారం



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి గెలుపు కోసం జోరుగా ప్రచారం జరిగింది. ఇందులో భాగంగా భువనగిరి నియోజక వర్గం లోని టేకుల సోమరం గ్రామంలో భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి గెలుపు కొరకు గ్రామ అధ్యక్షుడు పాటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గడపగడపకు తిరుగుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, అందుతున్న పథకాలను ఫలాలను ఇంటింటికి వివరించడం జరిగింది. రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి గారు పాల్గొని ప్రతి ఒక్క ఓటరు చైతన్యవంతుడు కావాలని ఆలోచించి గూడూరు నారాయణ రెడ్డి గారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని వివరించడం జరిగింది.

## ఉద్యమాలతో వచ్చిన తెలంగాణ నేడు కెసిఆర్ కుటుంబ పాలనగా కొనసాగుతోంది.. కెసిఆర్ పాలనకు స్వస్తి చెప్పి..

# కాంగ్రెస్కు పట్టం కట్టండి: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉద్యమాలతో వచ్చిన తెలంగాణ నేడు కుటుంబ పాలనగా కొనసాగుతుందని, ఈ పాలనను అంతమొందించాలంటే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఉప్పల్లో జరిగిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గం అభివృద్ధి చెందిందంటే కేవలంకాంగ్రెస్ ప్రభుత్వం వల్లనేనని, ఉప్పల్ నియోజకవర్గంలో ఈసారి ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి మీ కష్టాలు ను పరమేశ్వర్ రెడ్డి తీరుస్తాడని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గంలోని డబల్ బెడ్ రూమ్ రానివారికి,నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ భరోసాగా ఉంటుందన్నారు. మీరు నన్ను ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా నన్ను గెలిపించారన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాబోవు 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ మీకు భరోసాగా ఉంటుందని, ఈరోజు దేశంలో శ్రీమంతుల కుటుంబంగా కెసిఆర్ కుటుంబం ఉందన్నారు.కెసిఆర్ లక్షల కోట్ల ప్రజాధనాన్ని, పదివేల ఎకరాల భూములను కెసిఆర్ దోచుకున్నారనీ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కెసిఆర్ కుటుంబాన్ని చర్లపల్లి జైలుకు పంపుతామన్నారు.తెలంగాణ అమరవీరుల త్యాగాలను చూసి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు.

కానీ ఇచ్చిన తెలంగాణలో కెసిఆర్ అవినీతి పాలనను కొనసాగిస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని,కెసిఆర్ని బొంద పెట్టి పింఛను 2 వెల రూపాయలు నుంచి వచ్చే నెల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పేడినా వెంటనే 4000 రూపాయలు ఇవ్వబోతున్నామన్నారు.మీ నియోజకవర్గ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.తెలంగాణ రాష్టం లో మార్పు రావాలెంటే కెసిఆర్ పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు ప్రజలకు పాదాభివందనం... నన్ను గెల్పిస్తే కబ్జాలు, కమిషన్లు, ఉండవు

# అభివృద్దే మా నినాదం : ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాదు : ఈ రోజు నిజామాబాదు నగరం లోని బీజేపీ నాయకులు భారీ బైక్ ర్యాలి నిర్వహించారు నిజామాబాదు నగర పుర విధుల్లో గుండా భారీ ర్యాలీ తీశారు ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఇందూరు ప్రజలకు పాదాభివందనం చేస్తున్న నన్ను గగెల్పిస్తే కబ్జాలు, కమిషన్ లు ఉండవు అన్నారు ప్రతి ఒక్క కార్యకర్త ను కాపాడాకుంటాను అన్నారు మా జోలికి వస్తే బాగుండదు అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు పేదల సమస్యలు తీర్చలేని నాయకులు మనకు అవసరమా అన్నారు నగరాన్ని 9 సంవత్సరాలనుండి అర్బన్ నియోజకవర్గం లో ఎంతో మందికి బాధ పెట్టినా వాళ్ళ ఉసురు తగుల్తది అని అన్నారు మీ కమిషన్ లు కబ్జాలు ప్రజలు ఎవరు మర్చిపోలేదు అని అన్నారు నేను మీ కుటుంబ సభ్యుడిగా అన్ని విధాలుగా పిలుస్తే వచ్చేవాడిని అన్నారు కార్యకర్తలు ఎవరు ఆదర్య పడద్దు అన్నారు నా వెంట నిలబడి ఇన్నిరోజులు ప్రచార కార్యక్రమం లో బూత్ స్థాయిలో పనిచేసిన నా కార్యకర్తలకి ధన్యవాదములు అన్నారు మీకు అండగా నేనుంటా ఇందూరు ప్రజలు సేవ చేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నారు ఇందూరు ప్రజలు 30 వ తేదీన కమలం జెండా పైన ఓటయాలనీ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల కు డిపాసిట్ రావద్దు అన్నారు నేను మీ కోసం మీ సమస్యల పరిష్కారం కోసం ఏన్నో ఏండ్లు గా పోరాటం చేశాను అన్నారు ఒక్కసారి నగర ప్రజలు ఆలోచన చేయాలి సామజిక సేవ కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉన్నానని అన్నారు కెసిఆర్ పాలనా కు చరమ గీతం పాడాలని అన్నారు షబ్బీర్ అలీ కి అర్బన్ లో స్థానం లేదు అన్నారు నిజామాబాద్ నగర ప్రజలు మేదవులు అన్నారు ఉద్యోగులు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తు కు వేయాలని అన్నారు ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు బస్వా లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ నగరం లో ధన్ పాల్ సూర్యనారాయణ గారిని భారీ మెజార్టీ తో గెల్పించాలని అన్నారు సేవ కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాడు అన్నారు కాంగ్రెస్, %ఎతీం% నాయకుల కి అవకాశాలు ఇచ్చారు ఈ ఎన్నికలలో బీజేపీ కి అవకాశం ఇచ్చి సూర్యనారాయణ గారిని భారీ మెజార్టీ తో గెల్పించి మోదీ గారి బహుమతి ఇద్దాం అన్నారు ఈ కార్యక్రమం లో అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,కార్పొరేటర్లు పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, మాస్టర్ శంకర్, చందుపట్ల వనిత శ్రీనివాస్, సుక్క మధు,మెట్టు విజయ్, పంచారెడ్డి లావణ్య, ఎర్రం సుదీర్, బంటు వైష్ణవి, బూరుగుల ఇందిరా వినోద్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్,బీజేపీ మండల అధ్యక్షులు పుట్ట వీరేందర్, రోషన్ లాల్ బోర, గడ్డం రాజు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున యువకులు, ఇందూరు ప్రజలు పాల్గొన్నారు.



## కామారెడ్డిలో తీవ్ర ఉద్రిక్తత...

కామారెడ్డి బ్యూరో నవంబర్28 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా కెంద్రంలోలో మంగళవారం రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి ఎన్నికల నిబందనల ప్రకరమే ఉంటున్న ఇంటి వద్ద రాత్రివేళ ఉద్రిక్తత ఇంటి నుండి వెళ్లిపోవాలని పోలీసులని ఆదేశం...భారీ సంఖ్యలో తరలి వచ్చిన కార్యకర్తలు, పాత్రికెయులు రావడం తో పోలీసులు, కార్యకర్తలు బాహాబాహీ సద్దుమనిగింది.

## షామియానన్లు, పండల్, ఖన్నాత్ వంటి తాత్కాలిక నిర్మాణాల ఏర్పాటుపై నిషేధం...

కామారెడ్డి బ్యూరో నవంబర్ 28 (చాయిస్ టుడే) షామియానన్లు, పండల్, ఖన్నాత్ వంటి తాత్కాలిక నిర్మాణాల ఏర్పాటుపై నిషేధం, మొదలైనవి, ఛార్జీలు, బహిరంగ ప్రదేశాలు మరియు ప్రజలు రద్దీగా ఉండే అన్ని ఇతర ప్రదేశాల ద్వారాబీ5. ఎవరైనా లేదా పార్టీల ద్వారా లౌడ్ స్పీకర్లు/మైక్లు/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్పై నిషేధించబడింది.

సంగీతం, గానం లేదా ప్రసంగాలు లేదా స్పీకర్లు లేదా ఇతర సాధనాల ద్వారా ప్రసారం చేయడం నిషేధించబడింది. వివిధ కమ్యూనికేట్లు లేదా వ్యక్తుల మధ్య మతపరమైన శత్రుత్వం లేదా ద్వేషాన్ని సృష్టించే లేదా భంగం కలిగించే నేరానికి పాల్పడే అవకాశం ఉన్న ప్రసంగం, సంజ్ఞ లేదా అనుకరణ ప్రాతినిధ్యం, చిత్రం, చిహ్నాలు, ప్లకార్డులు లేదా ఏదైనా ఇతర వస్తువులను ప్రదర్శించడం నిషేధించబడింది.

లేదా చట్టం లేదా చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించడం,ఈ ఆర్డర్ యొక్క ఆపరేషన్ నుండి కింది వాటికి మినహాయింపు ఇవ్వబడింది, విధుల్లో ఉన్న పోలీసు అధికారి,బి. డ్యూటీలో ఉన్న మిలిటరీ/పారా మిలిటరీ సిబ్బంది,సి. విధుల్లో హోంగార్డులు, డి. విధి నిర్వహణలో ఎన్నికల అధికారి, ఓటింగ్ క్యూలో ఎవరు ఉన్నారు. పై ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే తప్పనిసరని ప్రజలకు తెలియజేయడం జరిగింది,ప్రాసిక్యూషన్ బాధ్యత.ఈ ఆర్డర్ 28.11.2023 17.00 గంటల నుండి 01.12.2023 06.00 గంటల వరకు అమలులో ఉంటుంది. ఏదేమైనప్పటికీ, ఇంటింటికీ ప్రచారానికి సంబంధించి 48 గంటలలోపు ఇంటింటి సందర్శనలను ఈ ఆర్డర్ పరిమితం చేయదు.

## కొత్తపల్లిలోఎన్నికల ప్రచారం నిర్వహించిన శివసేన పార్టీ అభ్యర్థి గౌటే గణేష్



గంభీరావుపేట 28 నవంబర్ (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శివసేన పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి గౌటే గణేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ప్రభుత్వాని గద్దె దించేంతవరకు పోరాటం చేస్తామని శివసేన పార్టీ పరంగా హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తమని గణేష్ అన్నారు అమర వీరుల త్యాగాల ఫలితం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని వచ్చిన తెలంగాణ దొరల తెలంగాణగా మారింది తప్ప ఒరిగింది ఏమి లేదని, రైతుల ఆత్మహత్యలు విద్యార్థుల ఆత్మహత్యలు కార్మిక కర్షక ఆత్మహత్యలతో గ్రామ సర్పంచుల ఆత్మహత్యలలో తెలంగాణ రాష్ట్రం ముందుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో డబుల్ బెడ్ రూమ్స్ దళిత బంధు బీసీ బందు గృహ లక్ష్మి దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలంటే బిఆర్ఎస్ నాయకులు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టులు కమిషన్ల తప్ప తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏం లేదని గణేష్ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని., తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే శివసేన పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియాలని శివసేన పార్టీ అభ్యర్థి గౌటే గణేష్ కోరారు.



## తెలంగాణలో మరోసారి బిఆర్ఎస్ దే అధికారం

### మక్తల్ బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి..

మక్తల్ నవంబర్28 వాయిస్ టుడే ప్రతినిధి మక్తల్ : ఈనెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భారీ విజయం సాధించడం ద్వారా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని మక్తల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో గురువారం మక్తల్ పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్ షోను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం క్రాస్ రోడ్డు నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రజలకు అభివాదం చేస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే మక్తల్ తో పాటు రాష్ట్రంలోనూ గులాబీ జెండా ఎగరవలసిన ఆవశ్యకత ఉందన్నారు. గత పాలకుల హయాంలో జరిగిన తప్పులు మళ్లీ ఎదురు కాకూడదు అంటే ప్రజలంతా బిఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ ఆంజనేయ గౌడ్, ఎమ్మెల్యే సతీమణి సుచరిత రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, కే రాజేష్ గౌడ్, రాజుల కాశిరెడ్డి, మైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, అన్వర్, మొగులప్ప, చిన్న హనుమంతు, జుట్ల శంకర్, జనం,ఈశ్వర్, నేతాజీ, బండారి ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఎన్నికల ప్రచార హెూరు

చిరుమామిడి నవంబర్ 28 (వాయిస్ టుడే): హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ప్రచారం ముగింపు చివరి రోజు అయిన మంగళవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో ఆయా పార్టీల నాయకత్వాల ఆధ్వర్యంలో ర్యాలీలు పోటాపోటీగా నిర్వహించారు. మొదట బిజెపి పార్టీ బైక్ నిర్వహించగా ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీ మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఇండియన్ పెట్రోల్ బంక్ నుండి ఊరేగింపుగా ఒగ్గు డోలు బైక్ ర్యాలీతో కార్యకర్తలు బయలుదేరారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోటర్ సైకిల్ ర్యాలీ మండల కేంద్రంలో నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సుందరగిరి గ్రామంలో భారీ ర్యాలీ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు తమ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు తూచా తప్పకుండా నెరవేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మక్తల్ మట్టి బిడ్డను ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి..

### మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి..

మక్తల్ నవంబర్ 28 వాయిస్ టుడే ప్రతినిధి మక్తల్ : మక్తల్ నియోజకవర్గంలో.. మక్తల్ గడ్డపై పుట్టి పెరిగిన, బడుగు బలహీన వర్గాలకు చెందిన తనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించిందని.. ప్రజలంతా ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా ఎన్నికై నిరంతరం ప్రజల మధ్య ఉంటూ.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానని మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. అంతకు ముందు మక్తల్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ చరిత్రలో బడుగు బలహీన వర్గాలకు చెందిన మక్తల్ మట్టిబిడ్డకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే అవకాశం తనకు దక్కిందని, ప్రజలు తనను కడుపులో పెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సేవ చేస్తూ జీవితాంతం మరిచిపోనని ఆయన అన్నారు. ఈ గడ్డతో, ఈ మట్టితో ఏ మాత్రం సంబంధంలేని వారిని గతంలో ఎమ్మెల్యేగా గెలిపిస్తే వారు ఈ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజలను మళ్లీమళ్లీ మోసం చేస్తూ తమ పబ్బం గడుపుకునేందుకు ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకున్నారని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, జి లక్ష్మారెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి,గోపాల్ రెడ్డి, సూర్యనారాయణ గుప్తా, కోళ్ల వెంకటేష్, రవి కుమార్ యాదవ్, చంద్రకాంత్ గౌడ్, శేఖర్ గౌడ్, ఏ రవికుమార్, గణేష్,నీలప్ప విష్ణువర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు బిర్ల ఐలయ్యను అధిక మెజార్టీతో గెలిపించండి ఆలేరు అభివృద్ధికి తోడ్పడండి

**మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు**

**ఆలేరు నియోజకవర్గంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య**

**నాకు అవకాశం ఇవ్వండి.. మీ సేవకుడిగా పని చేస్తా....బీర్ల ఐలయ్య**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు నియోజకవర్గం, తుర్కపల్లి, సాయిగూడెం,కొలనుపాక,గ్రామల్లో ఆ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పాల్గొన్నారు. ప్రతి గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధిజరుగుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ ఉద్యమాల పేరుతో వచ్చిన ప్రత్యేక తెలంగాణలో దోపిడి రాజ్యం కొనసాగుతుందని,



రానున్నది సోనియమ్మ రాజ్యమేనని, కెసిఆర్ కుటుంబ పాలన సృష్టి చెప్పాలంటే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన అన్నారు. తమ్ముడు బీర్ల ఐలయ్య ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నాడని, బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాడని ఆయన చేయి గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐలయ్య ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. గ్రామాల్లో గిరిజనులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అన్ని గ్రామాలు ప్రచారం నిర్వహించామని అందరూ తన గుర్తు చేయి గుర్తుపై ఓటు వేస్తామని చెబుతున్నారన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు,500 కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, రైతు భరోసా,పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు,వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్,ఇస్తామని.ఇలా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం,చేయుత,పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని తెలిపారు. నిరుపేద బిడ్డగా మీ సేవ చేసేందుకు మీ ముందుకు వస్తున్నానని, ఒక్కసారి ఆలేరు నియోజకవర్గ అభ్యర్థిగా తనకు ఒక్కసారి ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని, ఆలేరు నియోజకవర్గంను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో మక్తల్‌లో బైక్ ర్యాలీ..

మక్తల్ నవంబర్ 28వాయిస్ టుడే ప్రతినిధి మక్తల్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలేందర్ రెడ్డికి మద్దతుగా కోలార్ ఎంపీ మునిస్వామి, బిజెపి నాయకులు బి. కొండయ్య ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధుల గుండా భారీగా బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం జరిగిన బూత్ కమిటీల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా బిజెపికి మద్దతుగా నిలబడేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాస్కర్, కర్నేస్వామి, బలరాం రెడ్డి,పావనిమల్లికార్జున్, అఖిల రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, కల్లూరు నాగప్ప,చిట్యాల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యన్మన్ గండ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బైక్ ర్యాలీ

### బిఆర్ఎస్ గెలుపు ఖాయం అంటున్న యువత,



మహబూబ్ నగర్ జిల్లా (వాయిస్ టుడే ) నవాబు పేట్ మండలం యన్మన్ గండ్ల గ్రామం ఉన్న రుక్కంపల్లి, సీతమ్మ తండా , పూకే తండా లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బైకు ర్యాలీ నిర్వహించారు, జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మేము సైతం కృషి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకుడు లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రంజిత్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచి ఆశన్న, గ్రామ ఉపసర్పంచ్ రఘువీర్, మక్సూద్ , వెంకటయ్య, జనార్ధన్, గ్రామస్తులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో నిర్భయంగా ఓటేద్దాం




అశ్వాపురం, నవంబర్ 28: (వాయిస్ టుడే ). ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అశ్వాపురం మండల కేంద్రంలో సీఐ జి రవీందర్ ఆధ్వర్యంలో పోలీస్, సిఐఎస్ఎఫ్ సిబ్బందితో మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ప్రశాంతతను చెడగొట్టే వారిపట్ల పోలీస్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలన్నీ పాటించాలన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు తావులేకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామాల్లో ఎటువంటి అల్లరు, ఘర్షణలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓం శక్తి దేవాలయం నుండి మొదలుకొని పోలీస్ స్టేషన్, బస్టాండ్ సెంటర్, గ్రామపంచాయతీ కార్యాలయం, హై స్కూల్ సెంటర్, జగదాంబ సెంటర్, అంబేద్కర్ సెంటర్, చవిటిగూడెం తదితర ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ జి రవీందర్, ఎస్సైలు సురేష్, తిరుపతిరావు , పోలీస్, సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రేస్‌ను గెలిపించండి పట్టణాన్ని అభివృద్ధి చేసుకోండి

### మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి ప్రధాన రోడ్డు మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి బర్రె జహంగీర్ ప్రతి షాప్ యజమానులను కలిసి చేతి గుర్తు పై ఓటు వేయాలని అభ్యర్థించారు. 40 ఏండ్ల నుండి ఇక్కడ కాంగ్రెస్ ఎంఎల్ఏ లేకపోవడంతో అభివృద్ధి పనులు చాలా కుంటు పడ్డాయని, ఒకసారి కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామని అభ్యర్థించారు. అంతకు ముందు ఇందిర నగర లో ఇంటి ఇంటికి నమూనా బ్యాలెట్ తో ఒకటవ సంఖ్యలో ఉన్న చెయ్యి గుర్తు పై బటన్ నొక్కు ఓటు వేయాలని సూచించారు. ఇన్ని రోజులు బి ఆర్ ఎస్ అధికారములో ఉంది దళితులను,యువతను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ళ శేఖర్‌రెడ్డికి అవకాశం ఇవ్వండి

### బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి నియోజకవర్గం భువనగిరి పట్టణ కేంద్రంలో రాయగిరి భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా భువనగిరి పట్టణ రాయగిరి 3వ ,4వ వార్డు లో ఇంటింటి ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ బాధితులు హపోవలకు పోవొద్దని, కాంగ్రెస్ బిజెపి కల్లిబొల్లి మాటలు నమ్మొద్దు శేఖర్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యే అయిన తర్వాత అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలి అంటే భువనగిరి కోట పైన బీఆర్ఎస్ పార్టీ పైళ్ళా శేఖర్ రెడ్డి కారు గుర్తు జెండా ఎగరవేయాలి, రైతుబంధును పుట్టించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రైతుబంధు కావాలా రైతుబంధును అడ్డుకునే కాంగ్రెస్ నాయకులు కావాలా అని అన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో శేఖర్ రెడ్డి గారిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కోలుపుల అమరేందర్,భువనగిరి సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్



చైర్మన్ చింతల కిష్టయ్య,కౌన్సిలర్ నాయిని అరుణాపూర్ణ చందర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వళ్ళపు విజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ యువకులు అరవింద్,నరేష్,శ్రావణ, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, దోశపటి హరీష్,నాగారం నరేష్,తదితరులు పాల్గొన్నారు,

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 29 నవంబరు, 2023

# ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు

**స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి**

**తెలంగాణ అసెంబ్లీ -2023 ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలు**

**-జిల్లా ఎస్పీసన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**



జగిత్యాల జిల్లా బ్యూరో (నవంబర్ 28,23)వాయిస్ టుడే :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తేదీ నవంబర్ 28వ తేదీ(మంగళవారం) సాయంత్రం 5 గంటల తరువాత నుంచి, డిసెంబర్ 1వ తేదీ (సోమవారం ) ఉదయం 7 గంటల వరకు జిల్లా లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు,రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ (QRT), స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనైనది. జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై,మరియు ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 28 నవంబర్ 2023 సాయంత్రం 5 గంటల నుండి తేది: 04నవంబర్ 2023 ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించగలరు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి గారు కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## పాడి కౌశిక్ రెడ్డికి మద్దతుగా పట్టణ ఆర్యవైశ్యుల ఇంటింటి ప్రచారం

వాయిస్ టుడే - జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్దతుగా పట్టణ ఆర్యవైశ్యులతో ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ పథకాల గురించి తెలుపుతూ ఈ నెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కారు గుర్తు పై వేసి పాడి కౌశిక్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలుపించలని కోరిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ,అయిత మహేష్ ,బోల్లం చందు , శ్రవణ్ కుమార్ ,గర్రిపెల్లి అరుణ్ ,మంచల లింగమూర్తి,అయిత రమేష్ , సుదం శివ , గౌరిషెట్టి యుగెందర్ ,గౌరిషేట్టి రమేష్ , యంసాని రమేష్ బాబు ,అయిత నిఖిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రసమయి బాలకిషన్ అబద్దాల కోరు

**కాంగ్రెస్ పార్టీతోనే అభివృధి సాధ్యం**

**గుండ వెంకటేశం మాజీ సర్పంచ్**



ఇల్లంతకుంట,నవంబర్ 28 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో మంగళవారం రోజున మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం అయిందని అన్నారు. గ్రామపంచాయతీ భవనం, మహిళాశక్తి భవనం, యాదవ సంఘం కాంగ్రెస్ పార్టీ హయాములోనే నిర్మాణం అయ్యాయని అన్నారు. మొన్నటి ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన ఎమ్మెల్యే రసమయి మాట్లాడినవి అన్ని పచ్చి అబద్ధాలే అని ఆయన అన్నారు. వెల్జిపూర్ లో ఇంతవరకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ రాలేదని, రసమయి తన స్థాయి మరచి ఒంటెత్తు పోకడలతో వెళుతున్నారని,ఈ సారి రసమయిని ఓడించి తీరుతామని అన్నారు. గతంలో తాను చేసిన అభివృద్ధి పనులకు రసమయి దగ్గరికి వెళ్లి ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోలేదని,బిల్లులు రాలేక అప్పుల పాలు అయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు.



ఏఐసీసీ ఆదేశాలు సోనియా గాంధీ , మల్లికార్జున కరిగే ఆదేశానుసారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చుతామని టిపిసిసి ఆదేశానుసారం వంద రూపాయల స్టాంపు పేపర్ పై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి స్థానిక ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ముందర పత్రికా ముఖంగా ప్రమాణం చేసి ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు తెలియజేయడం జరిగింది.



## కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామం నుండి బీజేపీ బైక్ ర్యాలీ

కొత్తపల్లి బద్దిపల్లి నవంబర్ 28(వాయిస్ టుడే): మంగళవారం రోజు బిజెపి కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రచార కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ,ఎమ్ ఆర్ పీ ఎస్,వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిధి గా పాల్గొంటున్న మహా బైక్ ర్యాలికి మద్దతుగా బీజేపీ బద్దిపల్లి గ్రామ శాఖ తరుపున అధిక సంఖ్యలో పాల్గొన్న యువకులు,దళిత మోర్చా నాయకులు,బూత్ కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో,సర్పంచ్ రాచమల్ల మధు,మాజీ సర్పంచ్ ఉప్పు లక్ష్మయ్య, శక్తి కేంద్రం ఇంచార్జ్ లు, ఉప్పు తిరుపతి, పోర్తి అనిల్, బూతు అధ్యక్షులు, రాచమల్ల సంజీవ్, పెరుక శ్రీకాంత్, జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మునిగాల సాయి చంద్, ఓబీసీ కార్యవర్గ సభ్యులు, మునిగాల అనిల్, ఉప్పు ప్రశాంత్, పెరుక ఆనందం, పెరుక భాస్కర్,పాలొజి శ్రీనివాస్,గుర్రాల శ్రీకాంత్,రాచమల్ల సందీప్, గోలి రాజు,శ్రీపతి మదన్,మునిగాల సుమన్,రాచమల్ల సందీప్,పాలొజి సాయికృష్ణ, మునిగాల సుదర్శన్, రజినీకాంత్,సుధాకర్,సుద్దాల ప్రణయ్,కొమ్ము సాయి తరుణ్,పెరుక అన్వేష్,గ్రామ ముఖ్య నాయకులు జండా ఊపి ప్రారంభించడం జరిగింది.

## ఎంతో విలువైనది, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన ఎస్ఐ సుధాకర్, సిబ్బంది**



ఇల్లంతకుంట, నవంబర్ 28(వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట ఎస్సై డి సుధాకర్ తన సిబ్బందితో కలిసి మంగళవారం రోజున సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్ ఫెలిసియేషన్ సెంటర్ వద్ద యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను వినియోగించుకోవాలి అని , ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదని ఇల్లంతకుంట ఎస్సై డి సుధాకర్ తెలిపారు. ఓటు హక్కు ద్వారా ఎంతో పారదర్శకంగా మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోగలుగుతున్నామని, ప్రలోభాలకు లోనై ఓటును దుర్వినియోగం చేస్తే,అనేక దుష్ప్రభావాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అనే భావన ఎంతమాత్రం సరికాదన్నారు. ఎలక్షన్ డే అంటే హాలీడే కాదని, మన భవితను నిర్దేశించుకునే అతి కీలకమైన రోజుగా గుర్తించాలని సూచించారు. విద్యావంతులు ఎక్కువగా ఉండే పట్టణాలు, నగరాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదకావడం దురదృష్టకరమన్నారు. మనల్ని పాలించే వారిని మనం ఎన్నుకునే బాధ్యతను విస్మరించడం ఎంతవరకు సమంజసమో ప్రతిఒక్కరూ ఆలోచన చేయాలన్నారు.



## ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి

కరీంనగర్, నవంబర్ 28 (వాయిస్ టుడే): మహాత్మ జ్యోతిబాపూలే 133వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే చిత్రపటానికి డిసిసి ఉపాధ్యక్షులు మడుపు మోహన్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త అని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకు మహిళోద్ధరణకు కృషిచేసిన వ్యక్తి అని, మహిళలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో షబానా మహమ్మద్, గంగుల దిలీప్, సిరిపురం నాగప్రసాద్, ముల్కల కవిత, యోనా మన్నే, జ్యోతి, శారద, మాలోతు మహాలక్ష్మి, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## కమలం మయమైన మంథని పట్టణం..

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 28 (వాయిస్ టుడే) గోదావరిఖని. బీజేపీ సునీల్ అన్న, కమలం పువ్వు గుర్తుకే మన ఓటు అంటూ దద్దరిల్లిన మంథని పట్టణం.. బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ అన్న మంథని పట్టణంలో ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించడం మంథని లో అవినీతి, అసమర్థ పాలనా పోవాలంటే, మంథని జిల్లా కేంద్రం కావాలంటే, యువత కి విద్య ఉపాధి కొరకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరిన సునీల్ రెడ్డి మాట్లాడుతూ...

బీజేపీ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ఈ సమస్యలు అన్ని పరిష్కరిస్తాం. ఒక్కసారి మంథని ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వండి.... అన్ని విధాలుగా మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి చూపిస్తా... మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఈ రోజు మంథని మండలం నాగేపల్లి గ్రామం లో ఎన్నికల ప్రచారంలో మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా సునీల్ రెడ్డి ఇసుక లారీల వాళ్ళ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు మీద ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు,ప్రజలు భయపడుతున్నారు. ఇసుక లారీలతో రోడ్లు అన్ని ధ్వంసం అయ్యి పోతున్నాయి. పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో వందల ఎకరాల రైతు పంట పొలాలు మునిగిపోయాయి. బిఆరెస్ ప్రభుత్వం పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం కూడా ఇవ్వలేదు. బీజేపీ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ఈ సమస్య లు అన్ని పరిష్కరిస్తాం. ఒక్కసారి మంథని ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వండి.. అన్ని విధాలుగా మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను. బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మంథని ఎమ్మెల్యే గా గెలిపియాలని సునీల్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి వెంట నడుస్తున్న జనం... ఇల్లంతకుంటలో విస్తృత ప్రచారం

**బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న వెల్జిపూర్ గ్రామస్తులు**

**గెలుపొందిన వెంటనే బస్సు సౌకర్యం కల్పిస్తా : కవ్వంపల్లి**



ఇల్లంతకుంట, నవంబర్ 24,(వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గూడెపుపల్లి , వెల్జిపూర్ , రహీంఖాన్ , వంతడుపుల గ్రామాలలో మంగళవారం రోజున గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. మానకొండూరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కవ్వంపల్లి ప్రచారానికి ప్రజానీకం బ్రహ్మరథం పడుతున్నారు. అడుగడుగునా గ్రామ గ్రామాన కవ్వంపల్లి సత్యనారాయణకు అపూర్వస్వాగతం పలుకుతున్నారు. స్వచ్ఛందంగా ప్రజానికం తరలివచ్చి ఆయన వెంటనడుస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ కు మద్దతుగా వెల్జిపూర్ గ్రామస్తులు జనసంద్రమై గ్రామ ప్రజలు హస్తం గుర్తుకే మా ఓటు అంటూ హెూరెత్తినారు, మా గ్రామానికి బస్సు సౌకర్యం లేక గ్రామస్తులందరం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మా గ్రామ నికి ఎలాగైనా బస్సు సౌకర్యం కల్పించాలి అన్నారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గెలుపొందిన వెంటనే బస్సు సౌకర్యం కల్పిస్తానని , ఏ ఇతర సమస్యలు ఉన్న, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, కవ్వంపల్లి మానకొండూరు నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ వీస్తుందని, తప్పుడు సర్వేలు , వార్తలు పుకార్లను సృష్టిస్తుందని వాటిని నమ్మవద్దని, విశ్వసించవద్దన్నారు. తప్పుడు సర్వేలు, వార్తలను విస్తృతం చేసి ప్రజలను తప్పుదారి పట్టించాలనుకోవడం మూర?త్వమన్నారు. మేనిఫెస్టోలోని అంశాలతో ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారనన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతుతో మానకొండూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్టంలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం ఒక కేసిఆర్ కుటుంబానికే జరిగిందని,బిఆర్ఎస్ పాలనలో తెలంగాణాలో అభివృద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది. నీళ్ళు, నిధులు, నియమాకాలంటూ అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించింది. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారు. బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తుతున్నారు. అమరుల ఆశయాలను తుంగలో తొక్కి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కమీషన్ల రూపంలో అక్రమంగా కోట్లాది రూపాయలు కూడబెట్టిండు, ఈ ఎన్నికల్లో కెసిఆర్,బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాల్సిన అవసరం ఉంది. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ప్రజల దగ్గర నుండి దోచుకోవడం,ఇసుక మాఫియా,భూకబ్జాలతోనే వారికి సమయం సరిపోయింది. ఇక ప్రజల కష్టాలు తీర్చడానికి సమయం ఎక్కడ ఉన్నది అని, స్థానికేతారుడిని మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల సమస్యలు తెలిసిన మంచి మనిషి ఎస్ కుమార్

## బిజెపికి ఓటు వేసి ఎస్ కుమార్‌ను అసెంబ్లీకి పంపించండి

## ధర్మపురి బహిరంగ సభలో మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే పిలుపు

## మోదీ ప్రజా సంక్షేమ పథకాలు అందరికీ మేలు: సీఎం ఏక్‌నాథ్ షిండే



జగిత్యాల జిల్లా బ్యూరో /రాజేష్ బొంగురాల(నవంబర్ 28,23)వాయిస్ టుడే :తెలంగాణ రాష్ట్రంలో,భారత దేశంలో ఒకే ప్రభుత్వం ఉంటే ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతోందని, తెలంగాణలోనూ బిజెపికి అధికారం ఇచ్చి డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు తోడ్పడాలని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రజలకు పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా ధర్మపురిలో జరిగిన బిజెపి బహిరంగ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.బడుగు, బలహీన వర్గానికి చెందిన వ్యక్తిగా, ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిగా ప్రజలందరి బాగోగులను చూసే సమర్థుడైన ఎస్ కుమార్ ను ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని సీఎం ప్రజలను కోరారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాట, చేసిన వాగ్ధానాలను తుంగలో తొక్కి, కుటుంబ పాలనతో పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలన బాధలు తొలగాలంటే, తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలని, ధర్మపురి గడ్డపై ఎస్ కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు.రైతులకు ఉచిత ఎరువులు, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యం, కిసాన్ యోజన పథకం ద్వారా రైతన్నలకు ఆర్థిక సాయం వంటి అనేక పథకాలతో మోదీ ప్రభుత్వం ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పూర్తి పారదర్శక పాలన అందించడం నిజంగా మోదీ ఘనతే అని సీఎం కొనియాడారు.రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని ఇప్పుడు ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారన్నారు.ప్రజల గుండెల్లో బిజెపి గూడు కట్టుకుని ఉందని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఎస్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని సీఎం షిండే అభ్యర్థించారు.

### అవినీతి, కుటుంబ పార్టీ బీఆర్ఎస్ ను ఇంటికి పంపండి : బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్

ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన బీఆర్ ఎస్ పార్టీ ఒక్క కల్వకుంట్ల ఇంట్లోనే నాలుగు ఉద్యోగాలు సంపదించుకుంది తప్పా యువతకు ఉపాధి, ఉద్యోగాలిచ్చిన పాపాన పోలేదని, అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన బీఆర్ ఎస్ ను గద్దెదింపాలని ధర్మపురి అసెంబ్లీ బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్ అన్నారు.ధర్మపురి గడ్డపై ఈ సారి బిజెపి అధికారంలోకి వచ్చేలా ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.ముప్పై ఏళ్లుగా పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న తనకు తమ అమూల్యమైన ఓటు వేసి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణరావు , ధర్మపురి అసెంబ్లీ ఇంఛార్జ్, తుల్జాపూర్ ఎమ్మెల్యే రానా జగ్జీత్ సింహ్ పాటిల్, బిజెపి మధ్యప్రదేశ్ ఇంఛార్జ్ మురళీధర్‌రావు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, కో-కన్వీనర్ బండారు లక్ష్మన్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఓరగండి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, స్వచ్ఛభారత్ రాష్ట్ర కన్వీనర్ మంచెన రాజేష్, బతికెపల్లి ఎంపీటీసీ చింతకింది అనసూర్య, కమ్మర్‌ఖాన్ పేట్ సర్పంచ్ గుజ్జుల వేణగోపాల్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, మండల అధ్యక్షులు సంగెపు గంగారం, బెజ్జారపు లవన్, గంగుల కొమురెల్లి, రావు హన్మంతరావు, కట్ట మహేష్, గోపతి జనార్ధన్, మేడవేని శ్రీధర్, ఇతర నాయకులు యెల్లాల మహెందర్‌రెడ్డి, కొక్కు గంగాధర్, మేడవేని శ్రీనివాస్, నలమాసు వైకుంఠం, దొనకొండ నరేష్, రాందేని బాబు, నరేంద్ల శంకర్, గుంత సంతోష్, కొత్తూరి బాబు, పల్లెర్ల సురెందర్, ఆకుల శ్రీనివాస్, తీగుళ్ల సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ఎన్ టి పి సి లేబర్ గేటు టూ ఇంక్లైన్ కార్మికులను వజ్రం గుర్తుకు ఓటు అభ్యర్థించిన... మాజీ ఎమ్మెల్యే సోమవారపు సత్యనారాయణ

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 28 (వాయిస్ టుడే) చివరి రోజు ప్రచారంలో భాగంగా ఈరోజు స్థానిక ఎన్ టి పి సి లేబర్ గేటు వద్ద 2 ఇంక్లైన్ సింగరేణి కార్మికులను సోమవారపు సత్యనారాయణ ప్రచారం కార్యక్రమంలో పాల్గొని సింగరేణి కార్మికులను ప్రతి ఒక్కరిని కలుస్తూ వజ్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్క సింగరేణి కార్మికులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు ప్రతి ఒక్క సింగరేణి కార్మికులను కలుస్తూ వజ్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, పిడుగు కృష్ణ, రవి నాయక్, జనగామ రాయలింగు, సురేష్ పటేల్, సునీల్ కుమార్, అరవింద్ యాదవ్, కిషోర్, రాకేష్, తాజుద్దీన్, శ్యామ్ రాజ్, కృపా సాగర్, దేవి కృష్ణ, యశ్వంత్, కార్తీక్, రాజేష్ నాయక్, అనిల్, నిఖిల్, గాలిపెల్లి సంపత్, రాజు, కుమారస్వామి, అభిలాష్, సతీష్, హనుమంతు, కోటేష్ కోట, రాజయ్య, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.



### బ్లాక్మెయిల్ రాజకీయ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలి

#### - జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య

వాయిస్ టుడే - జమ్మికుంట: రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం, ఓడిపోతే కుటుంభం తో సహా చనిపోతాను అని బెదిరించి ఓట్లు ఆడుకోవడం ఒక నాయకుని లక్షణం కాదు అని అన్నారు జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మి రెడ్డి మరియు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య. జమ్మికుంట మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కమలపూర్ మండల కేంద్రం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి చేసిన వాక్యాలు రాజకీయ నాయకులకు సిగ్గు చేటు ఉన్నాయి అని నన్ను గెలిపిస్తే 4 వా తరికున విజయ యాత్రకు రండి అని ఓడిపోతే నా శవ యాత్ర కు రమ్మని మాట్లాడటం ముమ్మాటికీ తప్పు అని ఎన్నికల్లో గెలిపించాలని అనలే కానీ ఓడి పోతే కూడా మీకు అండగా ఉంటా అనాలే తప్ప చనిపోతాను అనే దివలకోరు మాటలు మట్లకుడదు అన్నారు. కాబట్టి ఇలాంటి నాయకులకు బుద్ధి చెప్పాలి అంటే హుజూరాబాద్ నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వోడితల ప్రణవ్ బాబును అత్యధిక మెజారిటీ గెలిపించాలని అని తెలిపారు. ఈ సమావేశం లో నాయకులు పొనగంటి మల్లయ్య, తుమ్మెటి సమ్మి రెడ్డి, ఎం డి సలీం, సుంకరి రమేష్, గడ్డం దీక్షిత్ తదితర పాల్గొన్నారు.

### పొన్నం చెత్త బుట్ట పట్టుకుని కరీంనగర్‌కు వెళ్లాలి

#### బిఆర్ఎస్ అధ్యక్షుడు మారుపాటి మహేందర్ రెడ్డి



భీమదేవరపల్లి వాయిస్ టుడే 28: కళాకారుల బృందం భీమదేవరపల్లి కి వచ్చిన సందర్భంగా మారుపాటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటు వేయడం వల్ల ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగదు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మూడు గంటల కరెంటు ఇస్తానన్నాడు కానీ బీ ఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చే పుణ్యం కేసీఆర్ ప్రభుత్వం దేనని ఆయన అన్నారు ప్రజలే బుద్ధి చెప్పి చెత్త బుట్ట పట్టుకుని కరీంనగర్ వెళ్లాలని ఆయన అన్నారు ఎన్నో రకాలైన అభివృద్ధి పథకాలను కెసిఆర్ తీసుకొచ్చిండు 50 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది మన కేసీఆర్ ఏం చేసిందో ప్రజలకు అర్థమైంది రైతుబంధు రైతు బీమా, ఆసరా పెన్షన్లు , అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువచ్చిండు బీ ఆర్ ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ను మూడవసారి ఎమ్మెల్యేగా, మరియు కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రి అయితే సౌభాగ్య లక్ష్మి 3000 తేల్ల రేషన్ కార్డు అందరికీ ప్రమాద బీమా ఆరోగ్య భీమా సన్న బియ్యం ఇవేకాక మరిన్ని పథకాలు చేస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ షరీఫుద్దీన్ ఎంపిటిసి సాతూరి రమ బిఆర్ఎస్ అధ్యక్షుడు సాతూరు ఆంజనేయులు ముదిరాజ్ అధ్యక్షుడు గంగిరెడ్డి సుధాకర్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో మైనార్టీ మహిళల ఇంటింటా ప్రచారం



వాయిస్ టుడే ప్రతినిధిరాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 28 :మైనార్టీ లకు కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడూ అండగా ఉంటుందని ఇందిరమ్మ రాజ్యం లోనే మైనార్టీల బతుకులు బాగుపడ్డాయని ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎల్లారెడ్డి పేట మాజీ ఎంపీటీసీ , కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో మైనార్టీల ఇండ్ల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.ఈవిఎం లో మూడవ నెంబర్ పై చేతి గుర్తు పై ఓటు వేసి కేకే మహేందర్ రెడ్డి నీ గెలిపించాలని మైనార్టీల ఓట్లను అభ్యర్థించారు.ఒగ్గు బాలరాజు యాదవ్ మాట్లాడుతూ తాను ఎంపీటీసీ గా ఉన్నప్పుడు ఖబరస్తన్ లో బోర్ వేయించడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తామని ఒగ్గు బాలరాజు యాదవ్ మైనార్టీలకు హామీ ఇచ్చారు.ఆయన వెంట 25 మంది మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

### జమ్మికుంటలో దళితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన మంద కృష్ణ మాదిగ, ఈటల రాజేందర్



వాయిస్ టుడే - జమ్మికుంట: మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. కులాలకు మతాలకు అతీతంగా ఈటల రాజేందర్ ను గెలిపించండి పెద్ద పదవి అందుకుంటారు. మీరు గెలిపిస్తే మీ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా పెంచారు. నాకు ఈటల రాజేందర్ గారికి 40 ఏళ్ళ అనుబంధం ఉంది. రాజేందర్ అన్న కోళ్ల ఫాం లో కోళ్ల ఎరువు ఎత్తే కూలీ పని నేను చేసినప్పటి నుండి పరిచయం. మేము పేదల కష్టాలు ఎక్కడ ఉంటాయో అక్కడ ఉంటాము. పేదలందరికీ ఉచిత వైద్యం అందిచడానికి నేను రాజేందర్ అన్న ముందుంటాం. మేము చేసిన ప్రతి పోరాటంలో ఈటల రాజేందర్ మాకు అండగా ఉన్నారు. మరి వేరే వాళ్ళకు ఎందుకు ఓటు వెయ్యాలి ఆలోచన చేయండి. మేము పేదరికం అనుభవించి వచ్చిన వాళ్ళం. మాకు పేదల ఆకలి బాధలు తెలుసు. రేపు ఆకలి తీర్చేది మాలాంటి వారే.. నాకు పదవులు ఇస్తా అన్నా అన్నీ వదిలిపెట్టి ముప్పై ఏళ్లుగా నాజాతి కోసం పోరాడుతున్న. వర్గీకరణ జరిగితేనే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. వర్గీకరణ చేస్తాం అని కాంగ్రెస్ మోసం చేసింది. అలాంటి కాంగ్రెస్ ఓటు వెయ్యవద్దు అనే.. నో కాంగ్రెస్ అని పిలుపునిచ్చా.. కెసిఆర్ కు నిమ్మరసం ఇచ్చి ఆమరణదీక్ష విరమింపజేసిన మన జాతిని మోసం జేశారు. దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇస్తాం అని మోసం చేశారు. ABCD కోసం ఢిల్లీకి పోయి వస్త అన్న కెసిఆర్ కి 6 సంవత్సరాలు అయినా తీరడం లేదు. ఇవన్నీ అడిగి ధర్నా చేస్తే నన్ను అరెస్ట్ చేసి నెలరోజులు జైల్లో పెట్టారు. మందకృష్ణ ను నిర్దాక్షిణ్యంగా అరెస్ట్ చేసినం.. అణచివేస్తా అని కెసిఆర్ చెప్పాడు. అలాంటి వాడికి మద్దతు ఇద్దామా . మనం ఆత్మగౌరవంతో బ్రతకాలి అంటే కెసిఆర్ ఒడిపోవాలి. కెసిఆర్ కామారెడ్డిలో ఒక బీసీ బిడ్డ గంపగోవర్ధన్ సీటు లాక్కున్నాడు. ప్రగతి భవన్ దొరల భవన్ అయ్యింది రాజేందర్ అన్నను గెలిపిస్తే దానిని ప్రజా భవన్ చేస్తారు. మోదీ ఎస్ సి వర్గీకరణ చేస్తా అన్నారు. మీ పెద్దన్నను అని చెప్పారు. ఆ పెద్దన్నకు అండగా ఈ చిన్నన్న నీ గెలిపిద్దాం. బీసీలకు 67 ఏళ్ల తరువాత గొప్ప అవకాశం వచ్చింది. 52 శాతం ఉన్న ఒక్క బీసీ సీఎం కాలేదు. బీజేపీ ఒక బీసీ ని సీఎం చేస్తా అన్నది. అన్ని పార్టీల బీసీల్లారా ఈ అవకాశం జారవిడుచుకోవద్దు. మిగతా కులాల ప్రజలారా.. ఇన్నాళ్ళు బీసీలు ఓటు వేసి మిమ్మల్ని ముఖ్యమంత్రి చేశారు కదా. ఒక్కసారి బి సి ముఖ్యమంత్రి చేయడానికి అవకాశం ఇవ్వండి. ఉద్యమ బిడ్డ, మీ బిడ్డ ఈటల రాజేందర్ ను గెలిపించండి అన్నారు.



### పచ్చని రామగుండంలో చిచ్చు పెట్టిన మక్కాన్ సింగ్...!

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 28 (వాయిస్ టుడే) గోదావరిఖని. నోట్ల కట్టలతో ఓట్లు కొనాలని చూస్తున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారు దిగజారుడు రాజకీయం పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.. కారు గుర్తుకు ఓటు వేసి ప్రతిపక్షాల చెంప చెల్లుమనిపించేలా భారీ మెజార్టీతో గెలిపించాలి అని ఎమ్మెల్యే చందర్ అన్నారు. రాష్ట్రం లో ,రామగుండం నియోజక వర్గం లో జరిగిన అభివృద్ధిని చూసి ఈ నెల 30 నా జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కు ఓటు వేసి కేసీఆర్ ను హ్యాట్రిక్ సి ఎం గా చేయాలని బి ఆర్ ఎస్ లీగల్ సెల్ రామగుండం నియోజక వర్గ బి ఆర్ ఎస్ నాయకులు స్పష్టం చేశారు.ఈ మేరకు మంగళవారం గోదావరిఖని బి ఆర్ ఎస్ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం లో బి ఆర్ ఎస్ నియోజకవర్గ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ మాట్లాడారు. అభివృద్ధిలో తెలంగాణ అన్ని రంగం లో దేశం లో నే అగ్రగామీ గా ఉందన్నారు.మిషన్ భాగీరాదా, మిషీన్ కాకతీయ తో ఇంటింటికి ,తాగు, సాగు నీరు అందించి దేశం లోనే సాగు లో ప్రథమ స్థానం లో ఉందన్నారు. ఉచిత విద్య వైద్య .రంగం లో అగ్రగామి తెలంగాణ అని అన్నారు.

జిల్లాకో మెడికల్ కాలేజ్ స్థాపించునా ఘనత తెలంగాణలో బి ఆర్ ఎస్ దేనన్నారు. 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ ,రైతులకు ఉచిత విద్యుత్ కె సి ఆర్ దే నన్నారు. రామగుండం లో సింగరేణి వైద్య కళాశాల,సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం,సింగరేణి అద్దె భవనం లో కొనసాగుతున్న కోర్ట్ ల స్థానం లో ?26 కోట్ల తో 6 కోర్ట్ భవనాలు,6 న్యాయ మూర్తులకు నివాస భవనాలు శారద నగర్ లో శంకు స్థాపన జరిగి నిర్మాణం ప్రారంభం అయ్యి 6 నెలల్లో అందుబాటులోకి రానుందన్నారు. స్థానికుడు ...అన్న అంటే నేనున్నంటూ ....ప్రజా హితం కోరే ...కోరుకంటి చందర్ కు ఓటు వేసి మరోసారి గెలిపించి రామగుండాన్ని అన్నిరంగాల్లో ముందుకు సాగేలా నియోజక వర్గ ప్రజలంతా పట్టం కట్టాలన్నారు. ఈ విలేకరుల సమావేశం లో లీగల్ సెల్ ఉపాధ్యక్షులు నడిపెల్లి కిషన్ రావు ,ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య,సలహాదారులు దాదా సలాం ,కుమార్ ముచ్చకుర్తి,గోసికా ప్రకాష్,సానం మురళి,పులిపాక ప్రవీణ్,గాజుల రాజ్ కుమార్,సిరిమల్లా అనిల్,వేల్పుల అరుణ్ కుమార్ తదితరులున్నారు.

### బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఎన్నికల ప్రచార హోరు

చిరుమామిడి నవంబర్ 28 (వాయిస్ టుడే): హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ప్రచారం ముగింపు చివరి రోజు అయిన మంగళవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో ఆయా పార్టీల నాయకత్వాల ఆధ్వర్యంలో ర్యాలీలు పోటాపోటీగా నిర్వహించారు. మొదట బిజెపి పార్టీ బైక్ నిర్వహించగా ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీ మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఇండియన్ పెట్రోల్ బంక్ నుండి ఊరేగింపుగా ఒగ్గు డోలు బైక్ ర్యాలీతో కార్యకర్తలు బయలుదేరారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోటర్ సైకిల్ ర్యాలీ మండల కేంద్రంలో నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సుందరగిరి గ్రామంలో భారీ ర్యాలీ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు తమ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు తూచా తప్పకుండా నెరవేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# సిరిసిల్ల నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ



**హస్తం -మీ నేస్తం- హస్తంతోనే అభివృద్ధి**

**సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి**

**పాత అంగడి బజార్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ**

**రోడ్ షో ర్యాలీలో పాల్గొన్న దాదాపు 8000 పై చిలుకు మంది, మహిళలు యువకులు నాయకులు, కార్యకర్తలు**

**కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన కేకే**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 28: సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డికి మద్దతుగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సుమారు 8000 పైచిలుకు మంది మహిళలు, యువకులు, నాయకులు కలసి పాత అంగడి బజారు నుండి బస్టాండ్ ప్రాంతం వరకు ర్యాలీగా వెళ్లి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ తాటాకు చప్పులకు ఎవరు భయపడబోరని ఎల్లారెడ్డిపేట మండలంలో ఓ నాయకుడి మాటలకు ఎవరు కూడా ఏ నాయకుడు కూడా భయపడబోరని మీ దౌర్జన్యాల ఇంకా చూస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అటువంటి నాయకుల మాటలు చెల్లెబోవని ఈ సందర్భంగా ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేయకుంటే మీ డబుల్ఇండ్లు లాక్కుంటారట,మీ పింఛన్లు రావట, మీకు రావలసినటువంటి లబ్ది ఏ విధంగా చేకురదట అంటూ ప్రచారం చేయడం ఏంటిదని ఆయన ప్రశ్నించారు. ఎవరి మాటలకు నాయకులకు బెదిరింపులకు ఎవరు భయపడకండి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి కేటీఆర్ ను అతని అనుచరులను ఇక్కడ నుండి తరిమికొడతామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ వద్దని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేస్తామని రోడ్ షోలో కేకే మహేందర్ రెడ్డితో అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మన బతుకులు బాగుపడతాయని అనుకున్నామని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు 1200 మంది ఆత్మహత్య చేసుకుంటే, బలిదానాలు చేసుకుంటే వీళ్ళందరూ పీటమెక్కి రాజ్యమేలుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక నలుగురే బాగుపడ్డారని అన్నారు. అలాగే జిల్లాకు నలుగురు మండలానికి నలుగురు గ్రామానికి నలుగురు తప్ప సామాన్య ప్రజలు ఎవరు కూడా వారి బతుకులు మారలేవని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అనేకమైన హామీలు ఇచ్చారని దళిత బంధు, బీసీ బంధు, దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదని కొత్త పింఛన్లు ఇవ్వలేదని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని డబుల్ బెడ్రూంలో ఇచ్చారా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. నవంబర్ 30 తారీఖున జరగబోయే ఎలక్షన్లో చేతు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి ఇచ్చామని, ప్రతి మహిళకు పావుల వడ్డీకే రుణాలను అందించామని, అభయ హస్తం కూడా అందించామని, ఆరోగ్యశ్రీని ఇచ్చి ప్రతి పేదవాడికి ఉచితంగా వైద్యాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, అలాగే రేషన్ కార్డులు ఇచ్చి, పింఛన్లు కూడా మంజూరు చేసిన ఘనతకాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, బడుగు బలహీన వర్గాలకు భూముల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, అలాగే రిజర్వేషన్ల ప్రక్రియను కూడా మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలకు గుర్తు చేశారు.2009లో స్వతంత్ర అభ్యర్థిగా కేటీఆర్ పై పోటీ చేసినప్పుడు ముఖ్యంగా ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు అండగా ఉన్నారని మండల ప్రజల రుణాన్ని జీవితాంతం కూడా తీర్చుకోలేనని అన్నారు. తన అరటిపండు గుర్తుపై పోటీ చేసినప్పుడు సొంత మండలం కంటే ఎల్లారెడ్డిపేట మండలం తను పోటీ చేసినప్పుడు 4000 మెజార్టీని ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల ప్రజలకు పోడు భూములు గాని, అసైన్డ్ భూములు గానీ ఇచ్చిందో ఆ భూములను ఈ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి ఆ భూములను మీకే తిరిగి ఇస్తామని ఈ సందర్భంగా తెలిపారు. భూములను ఇవ్వడమే కాకుండా ప్రతి ఒక్కరికి పట్టాదారును చేస్తామని మిమ్మల్ని యజమానులు చేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వెంటనే ఈ 6 గ్యారంటీ పథకాలను అమలు పరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



## కేకేకు మద్దతుగా నియోజకవర్గంలో చక్రం తిప్పిన హరి భూషణ్

**15 రోజులు ప్రతి పల్లెలో, తండాలో విస్తృత పర్యటన**

**కేకే ను అధిక మెజార్టీతో గెలిపించండి**

**కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మన బ్రతుకులు మారుతాయి**

**మాజీ పీపుల్స్ వార్ ఉత్తర తెలంగాణ నాయకులు హరి భూషణ్**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 28: కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పీపుల్స్ వార్ ఉత్తర తెలంగాణ నాయకులు హరి భూషణ్ ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి సిరిసిల్ల నియోజకవర్గంలో తనదైన శైలిలో ప్రతి పల్లెలో ప్రతి గడపను తట్టుతూ కేకే మహేందర్ రెడ్డి కి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తన అనుచరుల తో నియోజకవర్గంలో కలియ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. తెలంగాణ వస్తే మన బతుకులు మారుతాయి అని అనుకున్నాము కానీ, మన బతుకులు మారలేవని తెలంగాణలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని అన్యాయాలు అరాచకాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రతి పల్లెలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం లక్ష్యంగా ప్రచారాన్ని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ అభ్యర్థి గెలుపు కొరకు సాయశక్తుల కృషి చేస్తున్నారు.ఎన్నికల ప్రచారపు చివరి రోజు కావడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీ బహిరంగ సభ డిజైన్ చేయడంలో కీలక పాత్ర పోషించారు హరి భూషణ్.చివరి రోజు జరుగుతున్న ఈ సభ ప్రభావం రెండు మూడు రోజులు ఓటర్లలో నిలిచి చేయి గుర్తుకు ఓటు వేసేలా ప్లాన్ చేశారు. గత 15 రోజులుగా తన సహచరులని వెంటబెట్టుకొని రోజుకు పది నుండి 12 గ్రామాలు తిరుగుతూ గ్రామస్థాయి, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అలాగే గ్రామాలలో ప్రజలను కలుస్తూ టిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను దోపిడీని గుండాయిజాన్ని ఎండగాడుతూ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలని చైతన్యాన్ని రగిలిస్తూ ప్రతి ఒక్కరిని కలుస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా చేసిన అరాచకాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలను మేనిఫెస్టోలో చేర్చిన అంశాలను అమలు చేయించే బాధ్యతను తీసుకుంటామని పిలుపునిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సందర్భంగా నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు.



## జిల్లాలో విస్తృతస్థాయిలో వాహన తనిఖీలు

**అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు**

**మరియు నైట్ డామినేషన్ ఎక్సర్సైజ్**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి**

కరీంనగర్, నవంబర్ 28 (వాయిస్ టుడే): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలదృష్ట్యా, నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనున్నందున, చివరి 48 గంటలు కాగా, అక్రమంగా డబ్బు, మద్యం, ప్రజలను ప్రలోభపెట్టు ఇతర వస్తువుల అక్రమ తరలింపుకు పెద్ద ఎత్తున తరలించుటకు అవకాశం ఉన్నందున వాటికి అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో విస్తృతస్థాయిలో వాహన తనిఖీలు చేపడుతున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. వారి ఆదేశాల మేరకు జిల్లాలోని పలుచోట్ల కేంద్ర సాయుధ బలగాలు మరియు జిల్లా హెడక్వార్టర్స్ పోలీసులు ఉమ్మడి బృందంగా ఏర్పడి పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు, మెరుపు దాడులు జరుపుతున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఈ దాడులు కొనసాగుతాయన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.

## ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఐపీఎస్**



కరీంనగర్, నవంబర్ 28 (వాయిస్ టుడే): ఎన్నికల విధులకు హాజరయ్యే ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీసు సిబ్బంది మరియు స్థానిక హెూంగార్డులందరికీ పలు సూచనలు చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి. కరీంనగర్ కమిషనర్ కేంద్రంలో గల పరేడ్ గ్రౌండ్ నందు ఎన్నికల విధులకు హాజరయ్యే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సిబ్బందికి మరియు స్థానిక హెూంగార్డులు అందరికీ వేరు వేరుగా ఎన్నికల వేళ నిర్వహించాల్సిన విధుల పట్ల మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఐపీఎస్ అవగాహన కల్పించారు. పోలింగ్ డే రోజు కేటాయించబడిన పోలింగ్ స్టేషన్ వద్ద అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్పందించి పై అధికారులకు తెలియజేయాలన్నారు. తోటి సిబ్బందికి విధుల పట్ల సహకరించాలన్నారు. ప్రజలలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు సి రాజు, లక్ష్మీనారాయణ, ఏసీపీ నర ప్రతాప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శేఖర్ బాబు, రజనీకాంత్, శ్రీధర్ రెడ్డి, సురేష్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్ రెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లాకు చేరుకున్న సాయుధ బలగాలు,బెటాలియన్ సిబ్బంది,హెూం గార్డ్స్ సిబ్బందితో సిరిసిల్ల పట్టణంలోని వెంకటరమణ నగర్, కొత్త బస్టాండ్, గోపాల్ నగర్, శివనగర్, అంబేద్కర్ నగర్,వెంకంపెట్, ఆటోనగర్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ....ఈ నెల 30వ తేదీన రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మద్యం,నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాలు ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కౌంటింగ్ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

**జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**



కరీంనగర్, నవంబర్ 28 (వాయిస్ టుడే): అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో బాగంగా పోలింగ్ ప్రక్రియను ముగించుకొన్న అనంతరం చేపట్టనున్న కౌంటింగ్ లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత ప్రధానమని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్) శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియలో కళ్లు, చెవుల వంటి వారని, ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటు, మన సొంత పనిని ఎంత విధేయతతో చేస్తామో అదే విధంగా ఎన్నికల విధులను కూడా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం ఆంజనేయులు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పి. సదానందం, ఇతర అధికారులు, మైక్రొ అబ్జర్వర్లు పాల్గోన్నారు.

# కేటీఆర్ అహంకారాన్ని బొంద పెట్టండి

**సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన మాల సంక్షేమ సంఘం**

**కేకే మహేందర్ రెడ్డిని గెలిపించండి**

**దళితుల పైన అక్రమ కేసులు రౌడీషీట్లు**

**ఎస్సీ ఎస్టి అత్యాచార నిరోధక చట్టం నిర్వీర్యం చేస్తున్న కేటీఆర్**




వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 28: సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ మాట్లాడుతూ.. నవంబర్ 30 వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన కేకే మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని, డబుల్ బెడ్ రూములు, దళిత బంధు పేరుతో దళితులను మోసం చేశారని, దళితుల పైన, ప్రశ్నించే వారి పైన, అనేకమైన అక్రమ కేసులు పెట్టి, రౌడీ షిట్లు పెట్టి దళితులను వేధిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు, ఎస్సీ ఎస్టీల గూర్చి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో 12 సంక్షేమ పథకాలు ప్రకటించింది.అందులో భాగంగా ఎస్సీల జనాభా 18% ఉన్నందున రిజర్వేషన్లను 18 శాతాన్ని పెంచుతూ ఎస్టీల జనాభా 12 శాతం ఉన్నందున 12 శాతానికి పెంచుతామని ప్రకటించడం జరిగింది.అంబేద్కర్ అభయాసం పేరుతో ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సాయం ప్రతి సంవత్సరం సరిపడా బడ్జెట్ ను కేటాయించమని తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ బలోపేతం చేస్తూ మాల కార్పొరేషన్, మాదిగ కార్పొరేషన్ ఉపకులాల కార్పొరేషన్లతో మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రతి కార్పొరేషన్ కు సంవత్సరానికి 750 కోట్లు కేటాయించి ఆ కులాల సమగ్ర అభివృద్ధికి పూనుకుంటామని ప్రకటించింది.ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 10వ తరగతి పాస్ అయితే 10,000 ఇంటర్మీడియట్ పాస్ అయితే 15,000 డిగ్రీ పూర్తి చేస్తే 25,000, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తే లక్ష రూపాయలు, ఎన్ఫిల్డ్ పిహెచ్డిలు లాంటివి చేస్తే ఐదు లక్షలు రూపాయలు అందిస్తామన్నారు.అంతే కాకుండా ప్రతి మండలానికి ఒక ఎస్సీ గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులు విదేశాల్లోని యూనివర్సిటీలో ప్రవేశం పొందిన ప్రతి ఎస్సీ ఎస్టీ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. పోడు భూములకు పట్టాలు అందిస్తామన్నారు.వీటితోపాటు స్థానిక సమస్యలతో కేకే మహేందర్ రెడ్డి వారి ఆరు గ్యారెంటీ లను కూడా అమలు చేస్తానన్నారు.సిరిసిల్ల జిల్లాల్లో అమాయకులైన ఎస్సీ, ఎస్టీ బీసీలపై అక్రమ రౌడీషీట్లు పెట్టడం జైలు పాలు చేయడానికి ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలకు రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టాన్ని గడిచిన పది సంవత్సరాలు పూర్తిగా నిర్వీర్యం చేయడం వలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 16వ స్థానంలో ఉన్న ఎస్సీ ఎస్టీ అత్యాచారాల కేసులు ఈ పది సంవత్సరాలలో ఐదవ స్థానానికి చేరింది.ఎంత దారుణమంటే ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్ట బాధితులకు ఎఫ్ఐఆర్ నమోదైన ఏడు రోజులలో అందించాల్సిన నష్టపరిహారాలను పునరావాసము గత సంవత్సర కాలంగా అందజేయడం లేదు.దాంతోపాటు బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఉమ్మడి 10 జిల్లాలకు గాను ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోట్ల స్థానంలో ఎక్స్క్లూజివ్ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులు స్థాపిస్తానన్నారు.కానీ ఈ పది జిల్లాలు కాస్త 33 జిల్లాలైన ఇంకా పాత 10 ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోట్లు మాత్రమే పనిచేస్తున్నాయి.దీంతో సిరిసిల్లలో జరిగిన ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసు విచారణ ఎక్కడో ఉన్న కరీంనగర్ జిల్లాల్లో జరగడంతో బాధితులు అక్కడ వెళ్లడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు.చట్ట ప్రకారం బాధితులకు ట్రావెల్ అలవెన్స్ కూడా అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గడచిన పరిశ్రమలలో ఏ ఒక్క బాధితునికి అందించలేని దుస్థితిలో ఉన్నది.ఈ విధంగా సంక్షేమాన్ని విస్మరిస్తూ సంక్షేమంలో దేశంలోని నంబర్ వన్ అంటున్నారు.తెలంగాణ ప్రభుత్వం వాస్తవాలు చూస్తే సంక్షోభంలో నంబర్ వన్ స్థానానికి తెచ్చారు.కావున ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అహంకారానికి బొంద పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ముఖ్యంగా కేటీఆర్ అహంకారాన్ని అణగదొక్కాలంటే ఇసుక మాఫియాలతో జిల్లాను అతలాకుతలం చేస్తున్న బిఆర్ఎస్ ను అదే ఇసుకలో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్, లీగల్ అడ్వైజర్ మద్దెల రాజ్ కుమార్, ఆర్.అజయ్ కుమార్ మాల సంక్షేమ సంఘం యోజన విభాగం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు

**శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో సుమారు 1700 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు.**

**తెలంగాణ అసెంబ్లీ -2023 ఎన్నికల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలు..**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల నవంబర్ 28 :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తేదీ నవంబర్ 28వ తేదీ(మంగళవారం) సాయంత్రం 5 గంటల తరువాత నుంచి, డిసెంబర్ 1వ తేదీ (సోమవారం ) ఉదయం 7 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు.శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో ఉన్న 560 పోలింగ్ స్టేషన్స్ లలో సుమారు 1700 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు,రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ ( క్యూ ఆర్ టి), స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

ఈ ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞాప్తి చేయనైనది. జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు.రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు..ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై,మరియు ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది .పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే ఏదైనా మండే పదార్థాం ఉదాహరణకు టపాకాయలు లేదా ఇతర పదార్థాలను తీసుకెళ్లరాదు.

పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదు. అలాగే పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయి.తేది: 28-11-2023 సాయంత్రం 5 గంటల నుండి తేది: 04-12-2023 ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించగలరు. ఎన్నికలప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులు అయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



## మద్యం తరలిస్తున్న డిసీఎం అదుపులోకి తీసుకున్న పోలీసులు

తొర్రూర్, నవంబర్ 28(వాయిస్ టుడే): వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం ఎక్స్ రోడ్ చెక్పోస్ట్ వద్ద 8 లక్షల రూపాయలు విలువ చేసే మద్యం తరలిస్తున్న డీసీఎం ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వరంగల్ నుంచి తొర్రూర్ వైపు వెళ్తున్న క్రమంలో పోలీసులు ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలో వాహనం పట్టుబడ్డట్లు తెలిపారు. పట్టుబడిన మద్యం లో 48 కాటన్ల క్వాటర్ బాటిల్స్ లభ్యం తొర్రూరు లో ఓ మద్యం దుకాణానికి తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు సమయం మించి పోవడంతో వాహనాన్ని అదుపులోకి తీసుకున్న అధికారులు.

## జనసముద్రంల మారిన తొర్రూరు కాంగ్రెస్ రోడ్ షో



తొర్రూర్, నవంబర్ 28(వాయిస్ టుడే): తొర్రూరు డివిజన్ కేంద్రంలో నేడు,కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డి రోడ్డు షో నిర్వహించడం జరిగింది.ఈ ఎలక్షన్స్ కమిషన్ నిబంధనలు ప్రకారం నేడు అనగా నవంబర్ 28 సాయంత్రం 5:00 లోపు ప్రచారం ఏదైనా అన్ని కూడా ముగించాలని ఒక నిబంధన ఉండడం వల్ల,తొర్రూరులో పాలకేంద్రం సెంటర్ నుండి, కంటే పాలెం హరిపిరాల గ్రామాలకు వెళ్లే మార్కెట్ సెంటర్ వద్ద నుండి,బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద కార్నర్ సభను ఏర్పాటు చేసి, నవంబర్ 30న చేతి గుర్తుకు ఓటు వేసి మీ అభివృద్ధిని మీరు కావాలనుకుంటే నాకు ఓటు వేయాలని,ఇన్నాళ్లు 10 సంవత్సరాలుగా, పరిపాలించిన టిఆర్ఎస్ నాయకులు,వారి కుటుంబాలే బాగుపడ్డాయి తప్ప,మన యువతకు ఉద్యోగా, అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ,నీ గెలిపించి,మన పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి మీరు కూడా తోడ్పడాలని అన్నారు.వారికి మల్లె మా కాంగ్రెస్ ప్రభుత్వం మనిషిని చూసి బొట్టు పెట్టే గుణం కాదు అని చిన్న పెద్ద పార్టీ జెండాలంటూ బేధాలు లేకుండా అన్ని అర్హతలు గల ప్రతివారికి మా కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అందించే పథకాలను కచ్చితంగా అంద చేస్తామని హామీ ఇచ్చారు.

## రెండవసారి నన్ను ఎంఎల్ఏగా గెలిపించి ఆశీర్వదించండి: పెద్ది



నర్సంపేట (వాయిస్ టుడే) నర్సంపేట నియోజక వర్గ బిఆర్ఎస్ ఎంఎల్ఎ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ -గత 21రోజులుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వారి ఆశీర్వాదం పొందాను 2018 విజయం సాధించిన ఆదరణ కంటే ఇప్పుడు ప్రతి పల్లెల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు కేసిఆర్ ముఖ్యమంత్రి అయితేనే మరిన్ని పథకాలు వస్తాయని, నర్సంపేట నియోజకవర్గం లో విజన్ ఉన్న నాయకుడైన నన్ను మళ్ళీ గెలిపించుకోవాలని ప్రజలు చూస్తున్నారు వారికి కృతజ్ఞతలు ఖచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా రెండో సారి మళ్ళీ అసెంబ్లీ కి వెలుతా గతంలో వచ్చిన మెజార్టీని అధిగమించి 51 వేల మెజార్టీతో విజయం సాధిస్తా.ప్రతి గ్రామానికి, తండాకు చేసిన అభివృద్ధి వివరించా, ప్రతి పల్లెకు కోటి రూపాయల వరకు నిధులు మంజూరు చేశాను ఎమ్మెల్యే కాక ముందునుండి ఇప్పటి వరకు 670 కిలో మీటర్ల రోడ్లు తెచ్చాను రైతులకు నకిలీ విత్తనాల బెడద లేకుండా చేశాను రైతులకు మద్దతు ధర కోసం కష్టపడి అందించాను. గత 60 ఏండ్లుగా ఎవరు చేయని విధంగా సాగునీటి రంగంలో పాకాల, రంగయ్య చెరువు నింపాను. గిరిజన సోదరులకు ROFR పట్టాలు అందిచాను 59 పల్లె దవాఖానలు తెచ్చాను. 450 పడకల హస్పటల్ తెచ్చింది నేను ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు అటానామస్ గుర్తింపు తెచ్చాను. ప్రతీ రంగంలో అనేక మార్పులు జరిగి అభివృద్ధి పదంలో నడిపాను. 80 కోట్ల రుపాయల తో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించాం. 56 కోట్ల రూపాయలు44వేల మంది రైతులకు పంట నష్టం అందించానుకాంగ్రెస్ నాయకులు కూడా చెక్కులు తీసుకున్న వారిలో ఉన్నారు ఐదేళ్ల రాజకీయంలో అవినీతి రహిత పాలన అందించాను కరోనా సమయంలో ఫ్రీ ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన మొదటి ఎమ్మెల్యే ను కూడా నేనే 8500యూనిట్ల రక్త సేకరణ జరిపి నర్సంపేట నియోజకవర్గం ప్రజలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచారు ఐదేళ్ల కాలంలో ఇప్పుడు తిరుగుతున్న నాయకులు ఎక్కడున్నారు. ఎలక్షను రాగానే మళ్ళీ వచ్చారు 384 గ్రామాల్లో తిరిగాను ఎక్కడా ఏ సమస్య లేదు. నర్సంపేట నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకుడు మరోనేత ఇద్దరు ఒక్కటయ్యారు. నామీద విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలి, స్థానిక ప్రజలు కోరుకునేది ప్రశాంతత, హత్యారాజకీయాలు కాదు. నాపై ఆరోపణలు చేసిన వారు మీరు జైలుకెందుకెల్లారో ముందు ప్రజలకు వివరించండి నాపై ఆరోపణలు చేసిన నాయకులు ప్రతి పని అడ్డుకుని స్టే తెచ్చి అభివృద్ధి అడ్డుకున్నారు. అధికార ప్రతిపక్ష పాత్ర నేనే పోషించాను. చేసిన పనుల్లో తప్పులు ఉంటే సవరణ చేసుకునే అవకాశం ఇవ్వండి నర్సంపేటలో మరింత అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళ్లాలంటే మరో సారి అవకాశం ఇవ్వండి నర్సంపేట పట్టణానికి కాంగ్రెస్ పార్టీ ఎమిచ్చింది, ముప్పై ఎండ్లుగా రాజకీయంలో ఉన్న వారు ఏమి చేశారో ప్రజలకు తెలపాలి అని అన్నారు.

# కెసిఆర్ ఒక్కడే తెలంగాణ రక్షకుడు

**85 సీట్లతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురావేస్తాం**

**ఏమిచ్చి మీ ఋణం తీర్చుకొను నన్ను మూడు సార్లు గెలిపంచిన ప్రజలకు పాదాభివందనాలు**

**ప్రచార ముగింపు సభలో బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్**



కరీంనగర్ నవంబర్ 28(వాయిస్ టుడే)కరీంనగర్ నియోజకవర్గంలో తనను మూడుసార్లు గెలిపించిన ప్రజలకు తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించిన వారి ఋణం తీర్చుకోలేనిదని బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం ప్రచార ముగింపు ర్యాలీలో ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ తెలంగాణ చౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు...ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. రక్షకుడు కేసీఆర్ ఒక్కడేనని.. ఆంధ్ర ఢిల్లీ పాలకుల చేతిలో అధికారం పెడితే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు.. కరీంనగర్ ప్రజలందరిని తన కుటుంబ సభ్యుల వలె చూసుకుని కాపాడుకున్నానని.. వారికి ఏ ఆపాద వచ్చిన అన్నివేళల్లో అండగా నిలిచాను అని అన్నారు కరీంనగర్ అభివృద్ధికి కేసీఆర్ గారిని అడిగిన వెంటనే అత్యధికంగా నిధులు కేటాయించారని.. కరీంనగర్ కేసీఆర్ కు సెంటిమెంటు అని.. కరీంనగర్ పట్టణాన్ని తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండో నగరంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని అన్నారు..రానున్న ఎన్నికల్లో కరీంనగర్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.. బీజేపీ కాంగ్రెస్లు అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదని అన్నారు.. బండి సంజయ్ గెలిపించేందుకే పురమల్ల శీను కాంగ్రెస్ టికెట్ తెచ్చుకున్నారని ధ్వజమెత్తారు బిజెపి కాంగ్రెస్ కు వేసేమీ విలువైన ఓటు వృధా అవుతుందని విజ్ఞులైన ప్రజలారా ఆలోచించి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని అన్నారు... అవినీతి డబ్బుతో అధికార పార్టీ సర్పంచులను కౌన్సిలర్లను డబ్బు ఇరవేసి కొంటున్నాడని అన్నారు.. బండి సంజయ్ రాజకీయాన్ని వ్యాపారం చేస్తున్నాడని అన్నారు.. డబ్బు సంచులతో వచ్చే బిజెపి కాంగ్రెస్ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీలో జాబితాలో చేర్చిన ఘనత కేసీఆర్ గారికి దక్కుతుందని. కరీంనగర్ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చామని వినోద్ అన్నారు... 85 సీట్లతో తెలంగాణపై గులాబీ జెండా ఎగరవేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్ ఎంఐఎం గులామ్ అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమి పలువురు కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు..



## గులాబీ మయంగా మారిన తొర్రూర్

తొర్రూర్, నవంబర్ 28(వాయిస్ టుడే): అసెంబ్లీ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం నుండి 2009 2014 2018 లో నన్ను మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచేటట్లు చేసిన పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను నా సమస్యల వలె భావిస్తూ తీరుస్తున్నాను ప్రజలకు అన్ని విధాల ఉచిత విద్యుత్తు రైతుబంధు రైతు మిత్ర ఆసరా అమ్మ ఒడి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కేజీ టు పీజీ విద్య మరెన్నో తెలంగాణ ప్రభుత్వం పథకాలు ఆరోగ్యశ్రీ ఆర్థికంగా లేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వంటి కెసిఆర్ కిట్ ప్రజలకు చేయూతనే కాక ఎర్రబెల్లి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు శిక్షణ తరగతులు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కుట్టు మిషన్లు అందజేత యువతీ యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేత కాక ప్రైవేట్ కంపెనీలో జాబ్ మేళా నిర్వహించి పాలకుర్తి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి చేయూతనిస్తున్నాను పాలకుర్తి నియోజకవర్గం ఎల్లలు తెలవని పాలకుర్తి ప్రజల కష్టనష్టాలు తెలియని కేవలం నాలుగు సేవా సహా కార్యక్రమాలు చేసి ఇప్పుడు పాలకుర్తి ప్రజలకు సేవ చేస్తానంటే ఎవరు నమ్మరు పాలకుర్తి ప్రజలు ప్రజ్ఞావంతులు విజ్ఞతతో వారు నన్ను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించినారు ఇప్పుడు అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు కుల సంఘాల నాయకులు యువత యువకులు మహిళలు అందరు ముక్తకంఠంతో నన్ను గెలిపించడానికి అందరూ సిద్ధంగా ఉన్నారని దేవరపల్లి ప్రజలు దౌడ్ తీస్తూ దౌడ్ తీస్తున్నారు పాలకుర్తి ప్రజలు పట్టం కడతాను అంటున్నారు రాయపర్తి ప్రజలు రంగు మార్చనం అంటున్నారు వెధవంగారు ప్రజలు పొలికేక పెడుతున్నారు కొడకండ్ల ప్రజలు కోరుకుంటున్నారు దయన్న గెలుపు వారు గెలుపుగా భావిస్తున్నారు ఎల్లప్పుడూ పాలకుర్తి ప్రజలు నా వెంటే ఉంటారు టైం కు వచ్చిపోయే నాయకులను రంగులు మార్చే లీడర్ల లీడర్లను నమ్మవద్దని కోరారు 30వ తారీకు నాడు మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి గెలిపించగలరని అందరిని కోరినారు.



## న్యాయవాదుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే...

వరంగల్ 28 నవంబర్ (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లా న్యాయవాదుల లీగల్ సెల్ మద్దతు కాంగ్రెస్ పార్టీకి రక్షణ గా ఉంటుందని, జిల్లా లీగల్ సెల్ ఛైర్మెన్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ న్యాయవాదుల మేనిఫెస్టో లో న్యాయవాదుల సంక్షేమనికి పెద్దపిట వేశారని తెలిపారు. పోపా రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ కు వరంగల్ బార్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు పలికిందని, అధికార పార్టీ దాడులను ఖండిస్తూ, వారికీ రక్షణ గా న్యాయవాదులు ఉంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ ప్రతినిధులు నల్ల మహాత్మ, పిల్లి కార్తీక్, వేముల రమేష్, సిద్ధం యుగేందర్, లాడే రమేష్, రాజు శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా శివనగర్ 34, వ డివిజన్ లో శామంతుల ఉష శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ ప్రజలు గంప గుత్తగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ కు ఓట్లు వేసి, గెలిపించి బి. ఆర్.ఎస్ అరాచక పాలన కు ముగింపు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో శామంతుల శ్రీనివాస్, రావుల విజయ రాంచందర్, పట్టూరి సుధాకర్, వెంకన్న, శరత్, కిరణ్, శ్రీధర్, రాధిక శ్రీలక్ష్మి, రాధా సునంద తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖను బారి మేజారిటితో గెలిపించండి

**మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు విజ్ఞప్తి**



వరంగల్ 28 నవంబర్(వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో మంగళవారం నాడు అభ్యర్థులు పోటా పోటీగా ప్రచారం చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు మీడియా సమావేశం లో మాట్లాడుతూ, తూర్పు ప్రజల తీర్పు విలక్షణంగా ఉండబోతుంది అని, తూర్పు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొండా సురేఖ గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే తూర్పు మరింత అభివృద్ధి చెందుతుందని అయన అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అయన ప్రజలకు వివరించారు. మహిళలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కలదు అని, 200 యూనిట్ల వరకు కరెంట్ ఉచితం అని, నిత్య అవసరం అయిన గ్యాస్ ధర 500కే ఇస్తుంది అని, బిసి డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది అని అయన అన్నారు. నిరుద్యోగుల కొరకు జాబ్ క్యాలెండర్ కాంగ్రెస్ పార్టీ రూపొందించింది అని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, వరంగల్ తూర్పు నుండి కొండా సురేఖకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గుండా ప్రకాష్ తూర్పు నియోజకవర్గ ప్రజలను కోరారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 29 నవంబరు, 2023



## కామారెడ్డి భూముల్లో లంకె బిందెలు ఏమైనా ఉన్నాయా : మంత్రి కేటీఆర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (వాయిస్ టుడే) కామారెడ్డి భూముల్లో దోచుకోవడానికి ఏమైనా లంకె బిందెలు ఉన్నాయా అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ప్రతిసారి కేసీఆర్ భూములు దోచుకోవడానికి కామారెడ్డికి వస్తున్నారని చెప్తున్నారని, దోచుకోవాల్సిన అవసరం ఏముందన్నారు. కామారెడ్డి పట్టణంలో నేడు నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ప్రజలు కేసీఆర్ కు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ కామారెడ్డి వస్తే పరిశ్రమలు వస్తాయని, విద్యాసంస్థలు వస్తాయన్నారు. ఇక్కడి భూములకు ధరలు పెరుగుతాయని, రైతులకు మేలు జరుగుతుందన్నారు. గాడిదకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండితే ఎలా రావో రేవంత్ రెడ్డి, బీజేపీకి ఓటు వేస్తే అబివృద్ధి పరిస్థితి కూడా అలాగే ఉంటుందన్నారు. కేసీఆర్ ఇక్కడ గెలిచి సీఎం అయితే కామారెడ్డి రూపురేఖలు మారిపోతాయన్నారు. అభివృద్ధి చేసేవారిని గుర్తించి ఓటువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ము, గంప గోవర్ధన్, బీ ఆర్ ఎస్ నాయకులు నిట్టు వేణుగోపాల్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సామాజిక మాధ్యమంలో వచ్చిన డూప్లికేట్ ఓటర్ గుర్తింపు కార్డులపై విచారణ

**వరంగల్ (తూర్పు)రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా..**

**ఈ ఆర్ ఎం సాఫ్ట్‌వేర్ నకిలీ సమస్యను గుర్తించలేదన్న ఆర్ ఓ.**

**పేర్ల మార్పు,వేర్వేరు ఫోటోలతో దరఖాస్తు**

వరంగల్ 28 నవంబర్ (వాయిస్ టుడే ప్రతినిధి) సామాజిక మాధ్యమం లో వచ్చిన డూప్లికేట్ ఓటర్ గుర్తింపు కార్డుల పై విచారణ చేపట్టినట్లు నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో వరంగల్ (తూర్పు)రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు.

ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ డూప్లికేట్ ఓటరు గుర్తింపు కార్డుల పేరుతో వచ్చిన కథనం నేపద్యం లో బి ఎల్ ఓ ను భౌతికంగా విచారణ చేపట్టడం జరిగిందని, సూచించిన ఇంటి నంబర్‌లో ఒక వ్యక్తి మాత్రమే నివసిస్తున్నారని తెలియజేయడం జరిగింది కానీ, దరఖాస్తుదారుడు సాంబయ్య ఆడెపు, శాంబయ్య ఆడెపు,మరియు సమబయ్య ఆడెపు వంటి బిన్న రకాల పేర్లతో కూడిన ఓటరు గుర్తింపు కార్డులలో మూడు మార్పుల కోసం వేర్వేరు ఫోటో గ్రాఫ్‌లు, వయస్సు మార్పులతో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, కానీ బి ఎల్ ఓ, ఓటరు స్లిప్ లు( వి ఐ ఎస్) పంపిణీ సమయంలో వ్యక్తికి ఒక స్లిప్ మాత్రమే ఇచ్చారని, మిగిలిన రెండు స్లిప్‌లను గుర్తించి డబుల్ (రెండు)గా ఉంచారని, అట్టి స్లిప్ లను అతనికి పంపిణీ చేయలేదని, హౌస్ హోల్డ్ సర్వే సమయంలో బి ఎల్ ఓ ఒకేలా ఉన్న వాటిని గుర్తించారని,ఐతే ఇట్టి క్రమం లో ప్రాసెసింగ్‌లో ఓటర్ గుర్తింపు అప్లికేషన్ ఐన ఈ ఆర్ ఎం సాఫ్ట్‌వేర్ ఇట్టి నకిలీ సమస్యను గుర్తించలేకపోయిందని, అందువల్ల, కేవలం ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉందని బి ఎల్ ఓ ద్వారా ఒక వి ఐ ఎస్ స్లిప్ మాత్రమే పంపిణీ చేయబడిందని దరఖాస్తుదారునికి తెలియజేయబడింది, ఇది అట్టి పోలింగ్ కేంద్రం యొక్క ప్రిసైడింగ్ అధికారికి (పి ఓ)సంబంధించిన రోల్ యొక్క (ఏ ఎస్ డి )జాబితాలో డూప్లికేట్‌గా గుర్తించబడుతుందని.దరఖాస్తుదారుడు ఫోటో మరియు వయస్సు సవరణ కోసం వేర్వేరు పేర్లతో వేర్వేరు మార్పుల కోసం దరఖాస్తు చేయడం వలన మాత్రమే సమస్య ఏర్పడిందని, దరఖాస్తుదారు స్వయంగా వేర్వేరుగా దరఖాస్తు చేసుకున్నందున నకిలీ ఓటర్ గుర్తింపు కార్డును సృష్టించిన ఉద్దేశ్యంగా పరిగణించబడదని, ఏది ఏమైనప్పటికీ, యూనిక్ రోల్ నిర్వహించడం బి ఎల్ ఓ యొక్క ప్రాథమిక బాధ్యత కాబట్టి, బి ఎల్ ఓ ఆమె విధులు సక్రమంగా నిర్వర్తించనందున అట్టి విధుల నిర్లక్ష్యంపై చర్య తీసుకోబడుతుందని ఈ సందర్భం గా ఆర్ ఓ పేర్కొన్నారు.




## బిజెపి సకల జనుల విజయ సంకల్ప-సభ

తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 28 : తొర్రూర్ పట్టణం లో బిజెపి సకల జనుల విజయ సంకల్ప సభ భారీ బహిరంగ సభ మహాబాద్ రోడ్ నందు గల గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది. ఈ సభలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ సభ లో బిజెపి పాలకుర్తి నియోజక వర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ మార్తినేని ధర్మారావు,జిల్లా ఇంఛార్జ్ లు యాప సీతయ్య, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు కర్ర శ్రీనివాస్ రెడ్డి,చీకటి మహేష్,అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్,జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, పల్లె కుమార్,కొలుపుల శంకర్, రంగు రాములు, దుబ్బ రాజశేఖర్, దొంగరి.మహేందర్, రచ్చ.కుమార్, సాయిని, ఝాన్సీ, రచ్చ.కుమార్, సోమన్న, నరేందర్, సృజన్, రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీమయమైన పరకాల

## ధర్మన్నకి జై కొట్టిన పరకాల ప్రజలు

## గుండాలకు పరకాలలో చోటు లేదు..



పరకాల (వాయిస్ టుడే) బి.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో వేలాది సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొని పరకాల బి.ఆర్.ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి మద్దతు తెలిపారు. పరకాల నియోజకవర్గాన్ని ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేసుకున్నాం. గ్యారెంటీ అంటే పేదోడి బతుకులు మార్చాలి,బాండ్ పేపర్ కాదు అని ధర్మారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ను సిఎం కేసీఆర్ సహకారంతో సాధించుకున్నాం.దేశంలో అతిపెద్ద వస్త్ర పరిశ్రమను మన నియోజక వర్గంలో ఏర్పాటుచేసుకుని సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించు కోనున్నట్లు తెలిపారు.దేశంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మన తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు.వారి పాలన చేస్తున్న రాష్ట్రాలలో రూ.600 కంటే ఎక్కువ పెన్షన్ ఇవ్వలేదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చెప్తున్న దొంగ గ్యారెంటీలను ప్రజలు నమ్మరని అన్నారు. బాండ్ పేపర్,దొంగ ప్రమాణాలు చేసిన నమ్మే రోజులు పోయాయని అన్నారు.సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3000 పెన్షన్ ఇస్తూనే ముందు రోజుల్లో 5000 అందిస్తామని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో రైతు బంధు లేదు మన రాష్ట్రంలో తప్ప.రైతులకు బరోసా కల్పిస్తూ వారికి అండగా నిలిచి పంట పెట్టుబడి సహాయం అందిస్తున్న నాయకుడు కేసీఆర్.

ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల బీమా దళిత బంధు విషయంలో ప్రతిపక్ష పార్టీల మాటలువిని ఆందోళన పడొద్దని.డిసెంబర్ 15 వ తేదీన ప్రారంభించనున్న కైటెక్స్ కంపెనీ లో 11,000 ఉద్యోగాలు ఇస్తున్నామని ఇందులో మహిళలకు యువతకు ప్రధాన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. యువత భవిష్యత్ కు బాటలు వేస్తానని అన్నారు.

నర్సంపేట,హనుమకొండలో మనిషి పరకాలలో ఎలా చెళ్లతాడని అన్నారు.పరకాల నియోజకవర్గం అంటే నాకు ఇష్టంలేదని బలవంతంగా వచ్చానని చెప్పిన రేవూరి మాటలు ప్రజలు విన్నారని అన్నారు.గడిచిన పది ఎండ్లు బలగం పెంచుకున్న మీ కష్ట నష్టాల్లో మీకు తోడుగా ఉన్నాను. మీసాలు తిప్పినోడు , తొడలు కొట్టినోడు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు...?ఎన్నికలు రాగానే దొంగ వాగ్దానాలు చెప్పడం ఆ రెండు పార్టీలకు అలవాటేనని అన్నారు. నేడు రాష్ట్రంలో కేసీఆర్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసాం...మీ కొడుకుగా మీ కుటుంబ సభ్యుడిగా గడిచిన 10 ఏండ్లలో ఉన్నాను.

**రేవూరి గుండాలను వెనక పెట్టుకొని తిరుగుతున్నాడు...**

ఆనాడు నీళ్లు లేక ఇబ్బంది పడ్డ రోజులు మరవకూడదని,నేడు మీ గడప దగ్గరకు గోదావరి నీళ్లు వచ్చాయి.మరోసారి ఆశీర్వదించండి నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డిని సుందరంగా తీర్చిదిద్దుతా

**కామారెడ్డి పట్టణంలో బిఎల్ఎఫ్ ఎన్నికల ప్రచారం లో బిఎల్ ఎఫ్, అభ్యర్థి సిరిగాద సిద్దిరాములు,**

**కామారెడ్డిలో రోడ్లు, డ్రైనేజీ లను మెరుగుపరుస్తా**

**నిత్యం మీతోనే నేనుంటా.. బహుజన వాదాన్ని గెలిపిద్దాం**

**- బిఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే సిరిగాధ అభ్యర్థి సిద్ధిరాములు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (వాయిస్ టుడే) కామారెడ్డి పట్టణాన్ని సుందరంగా తీసి దిగుతానని కామారెడ్డి పట్టణ అభివృద్ధికి వచ్చిన నిధులను అభివృద్ధికే వాడతానని బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాధ సిద్ధిరాములు అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ వివిధ సంఘాలతో కలిసి మాట్లాదుతు కామారెడ్డి లో రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని, వాటిని సరి చేయడం జరుగుతుందని, కార్మికుల సమస్యలను తెలుసుకుంటూ వెంటవెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎవరు ఓడిపోయిన ఎవరు గెలిచినా పెన్షన్లు మాత్రం ఆగవని వాటి గురించి ఎవరు రంది పెట్టుకోవద్దన్నారు.బీడీ కార్మికుల జీవన భృతి కోసం కొట్లాడింది మేమేమని వాటిని ఎవరు వచ్చినా తొలగించే ప్రసక్తి లేదన్నారు. కామారెడ్డికి మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను తీసుకువచ్చి విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఎక్కడో ఏసీలో ఉండే నాయకులకు కాకుండా మీ తోటి జీవనం గడిపే కార్మిక నాయకుడైన నన్ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. తనకు ఎన్నికల కమిషన్ గుర్తించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. గత 30, 35 సంవత్సరాలుగా పేదల కార్మికుల కష్టాలను తెలుసుకొని వారి సమస్యలను తీర్చుకుంటూ వస్తున్నాను, అని అదే విధంగా ఇక ముందు కూడా వారి సమస్యల పరిష్కార కోసం ముందు ఉంటానన్నారు. బహుజన్ల వ్యక్తిగా మీ ముందుకు వచ్చానని బహుజన రాజ్య స్థాపన కోసం మనమందరం కలిసి కొట్లాడుదాం అన్నారు. బిఎల్ఎఫ్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే మన బహుజనవాదం గెలిచినట్టేనని ఆయన ఈ సందర్భంగా బహుజన వర్గానికి పిలుపునిచ్చారు. ముగ్గురు దొర లతో కార్మిక నాయకునిగా పోరాడుతున్నానని పేదలు కార్మికులు కర్షకులు నాకు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ ముగ్గురు లో ఎవరు గెలిచిన వారు మీ కోసం పనిచేయరనీ, ఈ ముగ్గురు ఓకే గుంపులో ఉంటారన్నారు. నేను ప్రజల గొంతుగా,కార్మికుల కోసం అసెంబ్లీ లో పోరాడి మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, నేను గెలిచిన ఏ పార్టీ లో చేరాను ప్రజ పక్షంలో ఉంటానన్నారు, కామారెడ్డిలో బహుజన జెండా ఎగురుతుంది అన్నారు, బిఎల్ ఎఫ్ అభ్యర్థి గా బారీ మేజర్టి తో గెలుస్తామని అన్నారు. కామారెడ్డి పట్టణం లో జరిగిన ఎన్నికల ప్రచారంలో బిఎల్ ఎఫ్, బిఎల్ పి,పార్టీ రాష్ట్ర నాయకులు, యం,ఆంజనేయులు, వడ్ల సాయి కృష్ణ, బిఎల్ ఎఫ్ అభ్యర్థి, జీవిత భాగస్వామి, సిరిగాద సిద్దిరాములు, అక్క పద్మ, ప్రెమల,అల్లుడు జి,వెంకటేష్, అన్న రఘుపతి రెడ్డి కామారెడ్డి జిల్లా నాయకులు, గంగా మణి, మల,స్వప్న, శ్యామల, కర్రెవార్ నగేష్,సైనాజ్, జ్యోతి, సిద్దమ్మ, దర్మారెడ్డి, గురుమూర్తి, ప్రసాద్, నాంపల్లి, శిరీష,తదితరులు ఉన్నారు.



## దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (వాయిస్ టుడే) చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 30 వ తేది ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్ బూత్ లలో దివ్యాంగుల సమాజం ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ఇచ్చిన హక్కు ఎవరు శాశించే దిక్కు ఉండదన్నారు. ఎన్నికల కమిషన్ దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడం అభినందనీయం ఎ పార్టీ మనకు ఏం చేస్తుందనేది ఆయా పార్టీల మేనిఫెస్టో గుర్తించి ఓటు వేయాలన్నారు. మనకు. ఒక పెన్షన్ బిక్ష కాదు - గౌరవ వేతనంగా గుర్తించే విధంగా మన తీర్పు ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్, డైరెక్టర్ గాడి నర్సింలు, కార్యవర్గ సభ్యుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిబాపూలే ఆశయానికి బాటలు వేద్దాం

**కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (వాయిస్ టుడే) జ్యోతిబాపూలే ఆశయానికి అనుగుణంగా అందరం కలిసి పని చేద్దామని కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గారి సిద్ధరాములు అన్నారు. సోమవారం జ్యోతిబాపూలే 133 వ ,వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలు వేసిన వాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబాపూలే ఆశయానికి బాటలు వేద్దామని ఆయన అడుగుజాడల్లో నడుద్దాం అన్నారు. ఆ రోజుల్లో బహుజనులకు ఎలాంటి ప్రాధాన్యత ఉండేది కాదని, మహిళలకు సైతం చదువుకునే స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. అలాంటి రోజుల్లో బహుజనుల కోసం ఆయన చేసిన సేవలు మరువలేని అన్నారు.

## ఓటమి భయంతో దయాకర్‌రావు నీచ రాజకీయం

తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 28: పాలకుర్తి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 26 ఏళ్ల అమ్మాయి చేతిలో ఓడి పోతానని భయం తో ఓటమి ఎరుగని నేత గా చెప్పు కునే ఎర్రబెల్లి దయాకర్ రావు ఝాన్సీరెడ్డి ని పాలకుర్తి నియోజకవర్గం లో ఉండొద్దు అని పాలకుర్తి నియోజక వర్గం రిటర్నింగ్ ఆఫీసర్ కు కంప్లైంట్ చేయడంతో ఆర్ఓ ఆదేశాల మేరకు ఫ్లయింగ్ స్కాడ్ తొర్రూర్ పోలీసులు ఎన్ఆర్ఐ ఝాన్సీరెడ్డి ని ఆకారణం గా నియోజక వర్గాన్ని వదిలి పెట్టి వెళ్లాలని ఆదేశించడం తో తాను ఏమి చేయ లేక ఏడ్చు కుంటూ వెళ్లారు.తాను పాలకుర్తి నియోజక వర్గం ప్రజల కు సేవ చేయాల నే ఉద్దేశం తో తాను కష్టపడ్డ సొమ్ము ను పాలకుర్తి నియోజక వర్గం ప్రజలకు దారా దత్తం చేయడానికి వచ్చాను. అని దయాకర్ రావు లెక్క కమిషన్ ల పేరు తో నియోజక వర్గ ప్రజల ను మోసం చేయడానికి రా లేదని మంత్రి పదవులు తో కమిషన్ లు డబ్బులు ఎన్నడూ సంపాదించ లేదని తాను ఇప్పటికీ ఎంఎల్ఏ గా గెలిచిన తన యొక్క జీతాన్ని కూడ పాలకుర్తి నియోజక వర్గ ప్రజల కు అందిస్తానని చెప్పు కుంటూ బోరున,విలపించారు.ఇప్పటికైన పాలకుర్తి నియోజక వర్గం ప్రజలు ఆలోచించి మీరు యశస్వినిరెడ్డి ని గెలిపించి నట్లయితే దయాకర్ రావు పర్వతగిరి కి తరలిస్తానని శపదం చేశారు.తొర్రూర్ డిఎస్ పి అత్యుత్సాహం,పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి ని నియోజకవర్గం దాటించల నే ఉద్దేశం తో కార్య కర్తల పై మీడియా సోదరుల పై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ మీరు నాకు తెలియకుండ నా పర్మిషన్ లేకుండా వీడియో తీ యొద్దు మీరు ఎవరు అంటూ ప్రశ్నిస్తూ అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు? అదే దయాకర్ రావు క్యాంప్ ఆఫీస్ లో వందలు వేల మంది మేడారం జాతర లెక్క ఉన్న కూడ పట్టిం చుకోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ కాంగ్రెస్ పార్టీ డబ్బులు దొరికినప్పుడు సగం డబ్బులు నొక్కేస్తూ బిఆర్ఎస్ పార్టీ డబ్బులు తరలించేటప్పుడు తన యొక్క



వాహనం లో తరలిస్తూ ఇబ్బందుల కు గురి చేస్తున్నాడని కాంగ్రెస్ కార్య కర్తలు ఆరోపించారు.ఇలాంటి మనుషుల ను మేము ఎప్పుడు చూడ లేదని రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో వారికి బుద్ధి చెప్తామని కార్య కర్తలు అన్నారు.

# హుజుర్ నగర్ అభివృద్ధి ప్రజల సంక్షేమమే నా ధ్యేయం: శానంపూడి సైదిరెడ్డి

హుజుర్ నగర్( వాయిస్ టుడే ప్రతినిధి ) అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నేరేడుచెర్ల పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన హుజుర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి బాణోత్ రమణా నాయక్ BRS పార్టీ జిల్లా నాయకులు మండల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు మున్సిపాలిటీ ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మహిళలు కోలాటాలతో డీజే ఆట పాటలతో ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించినారు మహిళలు బొట్టుపెట్టి మంగళహారతులతో స్వాగతం పలికారు తదనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.



శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ఈసారి కూడా భారీ మెజార్టీ సాధిస్తున్నామని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు నేరేడుచెర్ల సహా అన్ని మండలాలలో రెండు మున్సిపాలిటీల్లో ఎక్కువ గ్రామాలలో మెజార్టీ వస్తుంది అత్యధిక గ్రామాలు మనమే మెజార్టీ సాధిస్తున్నాము మన నియోజకవర్గాన్ని బాగు చేస్తానికి వచ్చిన కచ్చితంగా బాగు చేస్తాను అని అన్నారు సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని అన్నారు కేసీఆర్ నాయకత్వంలో పేదల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని హుజుర్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు కారు గుర్తుకు ఓటు వేసి హుజుర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు గిరిజనుల కోసం హుజుర్ నగర్ లో బంజారాభవన్ కి కోటిన్నర మంజూరీ చేయించడం జరిగిందన్నారు గిరిజనుల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నారు బీఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యమవుతుంది తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను నూతన గ్రామపంచాయతీ లను చేసి తండా లకు ప్రత్యేక నిధులు కేటాయించారు గిరిజనులకు 10% రిజర్వేషన్లు కల్పించి తండాలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ ది అని అన్నారు కారు గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నేను ఇక్కడే పుట్టిన ఇక్కడే పెరిగిన మన ప్రాంతం కోసం పని చేస్తున్నా ప్రతి ఊరులో సీసీ రోడ్లు వేపించినం డ్రైనేజీలు బాగు చేసుకున్నాము. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నాను నియోజకవర్గంలో ప్రతి ఊరికి బీటీ రోడ్లు నూతన డబల్ రోడ్లు బ్రిడ్జిలు నిర్మించడం జరిగింది ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తున్నాము. కొందరు ప్లాట్స్ ఇవ్వాలి అని అంటున్నారు 5,6 నెలలో ప్లాట్స్ ఇప్పిస్తాము గృహలక్ష్మీ పథకం కింద 3 లక్షలతో ఇల్లు కూడా కట్టిస్తాము ఇంతకు ముందు నాయకులు ఎన్నికలప్పుడు ఓట్లు అడగాలంటే భయపడే వారు ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్ని పనులు చేసి అభివృద్ధి చేసి చూపించి ఆశీర్వదించమని అడుగుతున్నామని అన్నారు కొందరు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే వస్తారు అటువంటి వాళ్ళను నమ్మొద్దు.

ఉత్తమ్ కుటుంబానికి కేవలం పదవులు మాత్రమే కావాలి ఎట్లాగు మళ్ళీ మనమే గెలుస్తున్నాము ఎన్నికల తర్వాత పెన్షన్ 2000 పెన్షన్ 3000, 3వేల నుంచి 5000/- కు పెంచుకోబోతున్నామని అన్నారు రాబోయే రోజుల్లో జనవరి నుంచి సన్న బియ్యం, 400/- కే గ్యాస్ ఇవ్వటం జరుగుతుంది సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా పత్తి కూలీలకు వెల్లే వారికి ఉపాధి లేని వారికి పేద మహిళలకు అర్హత ను బట్టి మూడు వేల పెన్షన్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రజల మీద నమ్మకం లేక కొందరు దొంగలు కావాలని కారును పోలిన గుర్తులను తెచ్చారు కాబట్టి జాగ్రత్తగా ఆలోచించి నిదానంగా చూసుకోవాలి. EVM ప్యాడ్‌లో 5వ నెంబర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి మరోసారి ఆశీర్వదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల పట్టణ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు సై యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చేతి గుర్తుపై ఓట్లు వేసి కాంగ్రెస్‌ను గెలిపించండి

### బీఆర్ఎస్ వస్తే భూములు గుంజుకుంటుంది

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్, శివ్వంపేట నవంబర్ 28 వాయిస్ టుడే : మందిని ముంచి మనలగొట్టిన పైసలే అవే పైసలు ఇప్పుడు ఎలక్షన్ల పంచుతున్నారనీ, ఎవడు ఏమిచ్చినా తీసుకోండి, ఓట్లు మాత్రం చేతి గుర్తుపై వేసి తనను గెలిపించవలసిందిగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన శివంపేటలో మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో శివ్వంపేటతో పాటుగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సాధారణ ప్రజలు శివ్వంపేట లోని ప్రధాన వీధుల గుండా బాణాసంచా శబ్దాలు, బ్యాండ్ మేళా తాళాలతో, డిజె సౌండ్, కళాకారుల ఆటపాటలతో ప్రజలను ఆకట్టుకునే విధంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రధాన రోడ్డు మీద చేరుకున్న తర్వాత జరిగిన సభలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు, చింతల కర్ణాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, పులిమామిడి నవీన్ గుప్తా, సుధీర్ రెడ్డి లు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలన కాలంలో నాలుగు పర్యాయాలు కరెంట్ చార్జీలు, ఐదు పర్యాలు బస్సు చార్జీలు, 4 వేలతో అయ్యే ఎకరం రిజిస్ట్రేషన్ చార్జీలు, ఇయ్యాల ధరణి పేరుతో 40 వేలకు చేరుకుందని అడ్డగోలుగా సీఎం కేసీఆర్ చార్జీలు పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నాడని వాపోయారు.

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, పింఛన్ వస్తుందని జాలి చూపించి బిఆర్ఎస్ కు ఓట్లు వేస్తే భవిష్యత్ తరాల నోట్లో విషం పోసిన పోసిన వాళ్ళం అవుతామనీ, మీ ఇంట్లో చదువుకున్న యువతీ, యువకులు ఉద్యోగం లేక, జాబులు లేక, రోడ్డుమీద తిరుగుతున్నారు. దీనిని గ్రహించండి, కాంగ్రెస్ వస్తే 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు, 2 లక్షల రుణమాఫీ, 24 గంటల కరెంటు, మహిళలందరికీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, క్వింటల్ ధాన్యానికి 500 రూపాయల బోనస్, రైతు భరోసా కింద 15 వేల రూపాయల ఆర్థిక సహాయం, నిరుద్యోగ యువకుల కోసం జాబ్ క్యాలెండర్, అదే బీఆర్ఎస్ వస్తే భూములు మాయం, జాగలు కబ్జా రౌడీయిజం పేట్రేగుతుంది. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలారా ఇది చిల్లర మల్లెర రాజకీయ వ్యవహారం కాదు, ఆలోచించాలి, మీ యొక్క విచక్షణ చూపించాలి, పింఛన్ వస్తుందని జాలి చూయిస్తే మన బతుకులు ఆగం అవుతాయన్నారు. ఈ సమాచారాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలి ఆగం కావద్దు ఆగం చేయొద్దు, మోసపోతే గోస పడతామన్నారు.

సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేయకుండా, తెలంగాణను ఒక తాగుబోతుల రాష్ట్రంగా తయారు చేశాడని దుయ్యబట్టారు. లక్షన్నర కోట్ల ప్రజాధనం తో నిర్మించిన మేడిగడ్డ వంగిపోయిందని, అన్నారం పగిలిపోయిందన్నారు. ఈ శివంపేట మండలంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చాలా మంది రైతుల భూములు గుంజుకుంటూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ కల్లిబొల్లి మాటలకు, నక్కజిత్తుల వేషాలకు ప్రజలందరూ మోసపోవద్దని, మహాలక్ష్మి కింద మహిళలకు అందరికీ నెలకు 2500 రూపాయల ఆర్థిక సాయం, క్వింటాలు వారికి 500 రూపాయల బోనస్ తో కలిపి 2700 రూపాయల మద్దతు ధర అందజేస్తాం, యువ వికాసం కింద విద్యా భరోసా కార్డుతో విద్యార్థులకు 5 లక్షల రూపాయలు, ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం ఇస్తామన్నారు. చేయూత కింద వృద్ధులకు నెలకు 4 వేల రూపాయల పెన్షన్, 210 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా, కల్పిస్తామన్నారు. మోసపోతే గోసపడతామని ప్రజలందరూ జాగరుకతతో వ్యవహరించి ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపించవలసిందిగా ఆవుల రాజిరెడ్డి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి, మాజీ జెడ్పిటిసి లు ఉమా లక్ష్మీ కాంతారావు, కమల పూల్ సింగ్, పెద్దపట్లోరి సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, పులిమామిడి నవీన్ గుప్తా, మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, మాజీ సర్పంచ్ మన్నె నర్సింలు, అనిత కృష్ణాగౌడ్, శభాష్ పల్లి అయ్యగారి యాదగిరి, మల్లవరం వెంకటరెడ్డి, భవనగారి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్టి సెల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, నాయకులు వారాల గణేష్, కొడకాంచి శ్రీనివాస్ గౌడ్, కొడకంచి రవీందర్ గౌడ్, కొడకంచి గణేష్ గౌడ్, వజ్జ నగేష్, వజ్జ శ్రీనివాస్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, కాముని నగేష్, మంతూరి రమేష్, కంలేగారి సత్యనారాయణ, వెంకటేష్, బిజిలిపూర్ సత్తయ్యలతో పాటుగా ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చివరి రోజు హోరా హోరిగా కాంగ్రెస్ ప్రచారం

నాగిరెడ్డిపేట, నవంబర్ 28,, వాయిస్ టుడే) ఎల్లారెడ్డి నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం హోరా హోరిగా కొనసాగింది... మండలకేంద్రం తో పాటు ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు... కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి భారీ మెజార్టీతో మదన్ మోహన్ ను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు... ఎల్లారెడ్డి నియోజక వర్గం అభివృద్ధి జరగాలంటే మదన్ మోహన్ ను గెలిపించాలని వారు పేర్కొన్నారు... కార్యక్రమంలో నాయకులు శేఖర్, సాయికుమార్, సుధాకర్, హన్మాండ్లు,, ఆంజనేలు.. షహీద్ పాషా.. బాషుమియా.. ఫరూక్ సాబ్ తదితరులు పాల్గొన్నారు..



## మూడోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించండి... భువనగిరిని ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### భువనగిరి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి నియోజకవర్గానికి తాను చేసిన సేవలను గుర్తించి తనకు మూడోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని భువనగిరి ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణంలో బి.ఆర్.ఎస్ పార్టీ రోడ్ షో లో పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి వనిత రెడ్డి,వారి కుమార్తె ఫైళ్ల మన్విత రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం ప్రచార ముగింపు సభలో పోచంపల్లి పట్టణంలో మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్ అభ్యర్థి ఫైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాను రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలిచి భువనగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించానని, ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అన్నీ కూడా ప్రతిని నిరుపేద బిడ్డకు అందజేశానని ఆయన అన్నారు. వృద్ధులకు విడో,వితంతు వికలాంగులకు పెన్షన్స్ సౌకర్యం, అదేవిధంగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లాంటి పథకాలను అందజేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్కే దక్కిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా అభివృద్ధి పథకంలో భాగంగా రైతులకు రైతుబంధు,నిరుపేదలకు ఆపద్మందు, రైతులకు ఇతర వర్గాల కులవృత్తుల వారికి పలు రాయితీలు కల్పించి, వారిని అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, జరుగునున్న ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ కు అత్యధిక మెజార్టీ వచ్చి మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అదేవిధంగా తాను భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా బరిలో ఉంటున్నానని, ప్రజలు తనకు సంపూర్ణ మద్దతు కల్పించి, తనను ఎమ్మెల్యేగా మూడవసారి గెలిపించాలని పైల్ల శేఖర్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు.



## మదన్ మోహన్ గెలవాలని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

నాగిరెడ్డిపేట.. నవంబర్ 28.. (వాయిస్ టుడే) ఎల్లారెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ గెలవాలని కోరుతూ మండలకేంద్రంలో గల షాదుల్ల హుసేని దర్గాలో నాగిరెడ్డిపేట కోఫ్షన్ మెంబర్ షహీద్ పాషా ప్రత్యేక ప్రార్ధన లు చేసారు.. అయినావెంట బాషుమియా, నర్సింహారెడ్డి.మధు.. తదితరులు ఉన్నారు..

# మధిరలో భట్టి ఎన్నికల ప్రచారానికి జననీరాజనం

నవంబర్ 28 (వాయిస్ టుడే): జిలుగుమాడు, బుచ్చిరెడ్డిపాలెంలో కాంగ్రెస్ ప్రచార హోరు..కారు బేజారు ఊరు ఊరంతా కదిలి భట్టికి జై కొట్టిన జిలుగుమాడు కావాలని కుట్రపూరితంగా రైతుబంధు రాకుండా చేసింది కేసీఆర్ ఎన్నికల కోసం రైతుల మీద అతిపెద్ద కుట్ర చేసిన సీఎం కేసీఆర్. ఎలక్షన్ కోడ్ వస్తుందని తెలిసి కూడా రైతుబంధు ఇవ్వొద్దు, ఆగిపోవాలని, రైతుబంధు డబ్బులు వేయకుండా కుట్రలు చేసిన కెసిఆర్. మద్యం షాప్ టెండర్లపై ఉన్న శ్రద్ధ రైతుబంధుపై ఎందుకు లేదు. రైతుబంధు రాకుండా కాంగ్రెస్ అడ్డుపడింది అనడానికి బిఆర్ఎస్ పాలకులకు బుద్ధి ఉండాలి.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు వేస్తాం. కాంగ్రెస్ ఉంటనే రాష్ట్రానికి కరెంటు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన పవర్ ప్రాజెక్టుల వల్లనే అందుతున్న కరెంటు కరెంటును ముట్టుకున్న, కాంగ్రెస్ ను ముట్టుకున్న కేసీఆర్ మాడి మసైపోతాడు. కేసీఆర్ అధికారంలోకి రానప్పుడే రైతులకు ఉచిత కరెంటు కాంగ్రెస్ ఇచ్చింది. రైతులకు రుణమాఫీ, పంట నష్టం జరిగినప్పుడు పరిహారం, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, పందిరి సాగుకు ప్రోత్సాహకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇచ్చాం. కానీ బిఆర్ఎస్ వీటిని బంధ్ చేసింది. ఇండ్ల నిర్మాణానికి జానెడు జాగా కూడా ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకపోగా హౌజింగ్ కార్పోరేషన్ ఎత్తివేసిన దుర్మార్గుడు కేసీఆర్. ఆడపిల్ల పెళ్ళికి రెండు లక్షల పదహారు వేల రూపాయలు ఇచ్చే బంగారు తల్లి పథకాన్ని చంపి వేసి లక్ష రూపాయలు ఇచ్చే కళ్యాణ లక్ష్మి తెచ్చి గొప్పలు చెప్పడం విడ్డూరం. ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు 9 నిత్యవసర సరుకులు ఇస్తే ధనిక రాష్ట్రంలో బియ్యం ఇస్తున్నార. ప్రజల సంపద దోపిడీ చేసిన బిఆర్ఎస్‌ను దంచుదాం,



దించుదామని ప్రజలు రెడీ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది

ప్రజల సంపద ప్రజలకు పెంచాలని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు తీసుకొచ్చింది. అధికారంలోకి రాగానే గ్యారంటీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డుపై సంతకాలు పెట్టి ఇంటింటికి హామీ పత్రాలు ఇస్తున్నాము. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మధిర శాసనసభ్యుడిగా ప్రముఖ పాత్ర పోషిస్తాను. మధిర అభివృద్ధికి నిధులను తీసుకొస్తాను. మధిరకు నిధులు తెస్తా, నీళ్లు ఇస్తా, రోడ్లు వేస్తా, గ్రంథాలయాలు బాగు చేస్తా, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు ప్లేస్మెంట్స్ తీసుకొస్తా, నియోజకవర్గంలో ఉన్న 53 వేల డ్వాక్రా సభ్యులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఇందిరమ్మ డైరీ పెట్టిస్తా, నాలుగు లక్షల లీటర్ల పాల ఉత్పత్తితో మధిరలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేస్తా, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకువస్తా, ఔటర్ రింగ్ రోడ్డు వేయిస్తా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాను. మధిర నియోజకవర్గానికి నిధులు తెచ్చేవారు కావాలా? ఇండ్ల ముందు నిలబడి ముచ్చట చెప్పేవాళ్ళు కావాలా? మధిర ఓటు అభివృద్ధికి ఉపయోగపడాలి.

# ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

- ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు : సీ.పీ కల్మేశ్వర్



నిజామాబాద్, నవంబర్ 28 : రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 30 న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి కలెక్టర్ పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటరు కార్డు లేకపోయినా, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదానిని వెంట తెచ్చుకుని ఓటు వేయవచ్చని సూచించారు. ఈ నెల 30 వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, నిర్ణీత సమయం లోపు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వారికి సైతం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలని సూచించారు. జిల్లాలో పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకించి ఇదివరకటి ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదైన నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందన్నారు.

కాగా, జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలైన నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాన్సువాడ, ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్ల పరిధిలో గల 833 ప్రాంతాలలో మొత్తం 1549 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, 1394986 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ఓటర్లలో 80 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లు 17393 మంది ఉండగా, 40 శాతం పైబడి వైకల్యం కలిగిన దివ్యంగులు 23919 మంది ఉన్నారని, 18 - 19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువ ఓటర్లు 47636 మంది ఉన్నారని వివరించారు. ఈసారి ఎన్నికల్లో మొట్టమొదటిసారి ఎన్నికల సంఘం సీనియర్ సిటిజన్లు, దివ్యంగులు ఇంటి నుండే ఓటు వేసేందుకు వీలుగా వెసులుబాటు కల్పించిందని, ఈమేరకు జిల్లాలో 2248 మంది తమతమ ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకున్నారని, అత్యవసర సర్వీసుల కేటగిరీలో మరో 50 మంది వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న 7215 మంది, ఇతర జిల్లాలలో విధులు నిర్వర్తిస్తున్న 648 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు.

జిల్లాలో పోలింగ్ కేంద్రాల సంఖ్యకు అనుగుణంగా ర్యాండమైజెషన్ ద్వారా ఆయా నియోజకవర్గ కేంద్రాలకు ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)లను తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచడం జరిగిందని, బుధవారం ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల సంఖ్య కంటే 25 శాతానికి పైగా అదనంగా (రిజర్వు) బ్యాలెట్ యూనిట్లు 2352, కంట్రోల్ యూనిట్లను 1957 కేటాయించడం జరిగిందని, వి.వి.ప్యాట్లు 40 శాతం అదనంగా కలుపుకుని మొత్తం 2186 పంపించామని వివరించారు. జిల్లాలోని మొత్తం ఆరు సెగ్మెంట్ల పరిధిలో 77 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని కలెక్టర్ వివరించారు.

నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లో 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున పోలింగ్ సందర్భంగా రెండు బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తామని తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం పీ.ఓలు 1864 మంది, ఏ.పీ.ఓలు 1867 , ఓ.పీ.ఓలు 3727 లు కలుపుకుని మొత్తం 7458 మందిని పోలింగ్ విధుల కోసం ర్యాండమైజెషన్ ద్వారా బృందాల వారీగా కేటాయించామని తెలిపారు.

ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా, ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షించేందుకు వీలుగా 143 సెక్టార్లను ఏర్పాటు చేస్తూ ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను నియమించామని, ఎన్నికలు ముగిసేంత వరకు 24 గంటల పాటు ఈ బృందాలు నిఘా ఉంచుతాయని అన్నారు. సైలెన్స్ పీరియడ్ కు సంబంధించిన నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని సూచించారు.




## కాకతీయల వైభవాన్ని చాటి చెప్పేలా వరంగల్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

### ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

వరంగల్ : వరంగల్ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని వరంగల్ తూర్పు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అడగకముందే ఎన్నో నిధులు కేటాయించారన్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించే మెగా టెక్స్టైల్స్ పార్కును నిర్మించారు. విద్య, వైద్యానికి ఎంతో ప్రాధాన్యమిచ్చారని పేర్కొన్నారు. కాగా, భవిష్యత్‌లో నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించాలని కోరారు. మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి. అలాగే కాకతీయల వైభవాన్ని చాటి చెప్పేలా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణ ద్రోహులు ఓట్ల కోసం బయలుదేరారు

సిద్దిపేట జిల్లా (వాయిస్ టుడే): తెలంగాణ ద్రోహులు ఓట్ల కోసం బయలుదేరారని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మంగళవారం నాడు మంత్రి హరీశ్ సిద్దిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వేములవాడ కమాన్ నుంచి పట్టణ పురా వీధుల గుండా హరీశ్ భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..."బీజేపీ, కాంగ్రెస్ నేతలు తెలంగాణకు ద్రోహం చేశారన్నారు. ఏనాడైనా కాంగ్రెస్ నేతలు తెలంగాణ కోసం ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేతికి అధికారం ఇస్తే రాష్ట్రం కుక్కలు చింపిన ఇస్తారుగా మారుతుందని మండిపడ్డారు. అవార్డులు అంటే సిద్దిపేట.. సిద్దిపేట అంటే అవార్డులు అని చెప్పారు. దేశంలో అవార్డ్ ఇస్తే సిద్దిపేట పేరు లేకుండా అవార్డులు ఇచ్చేవారు కాదన్నారు. తాను సిద్దిపేట ప్రజలకు ఎంత చేసిన తక్కువేనని అన్నారు. అభివృద్ధికి మారుపేరు సిద్దిపేట అని చెప్పారు. జలాశయాలకు మారుపేరు సిద్దిపేట అన్నారు.సిద్దిపేట అభివృద్ధిపై ప్రతి పక్షాలు ఓర్వలేక విమర్శలు చేశారన్నారు. సిద్దిపేట ప్రజలు తన కుటుంబ సభ్యులాంటివారని అన్నారు.30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఐదేళ్ల పాటు తాను సిద్దిపేట ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకున్నానని చెప్పారు. కార్యకర్తలే కారుకు ఇంధనం లాంటివారు.. మనం వేసే ఓటు అభివృద్ధికి పట్టం కట్టాలి" అని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు.ప




## మీ ఆడబిడ్డను చంపుకుంటారా?

### జగిత్యాల బీజేపీ అభ్యర్థి బోగ శ్రావణి భావోద్వేగం

### ఓట్లను ఒడిబియ్యం మాదిరిగా అడుగుతున్న

జగిత్యాల, నవంబరు 28 : "నేను మీ ఆడబిడ్డను. బతికించుకుంటారో.. చంపుకుంటారో.. నిర్ణయం మీ చేతిలోనే ఉంది. ఓట్లను ఒడిబియ్యం మాదిరిగా అడుగుతున్నా. ఆశీర్వదించండి. ఓడిపోతే నన్ను బతకనియ్యరు. దయచేసి ఒకే ఒక్కసారి గెలిపించండి. జగిత్యాలను రాష్ట్రంలోనే మంచి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా' అంటూ జగిత్యాల బీజేపీ అభ్యర్థి బోగ శ్రావణి ప్రచారంలో భావోద్వేగం చెందారు. జగిత్యాల నియోజకవర్గాన్ని సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్‌కు దీటుగా అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలు మాది జగిత్యాల నియోజకవర్గమని సగర్వంగా చెప్పుకునే రోజులు తెస్తానని హామీ ఇచ్చారు.



## విశ్వాస ఘాతకుడు రెడ్యా

**కాంగ్రెసలో పదవులు అనుభవించి, గుండెలపై తన్నాడు..**

**ఆయన కుటుంబ దందాలకు ఓటుతో సమాధానం చెప్పాలి...**

**డోర్నకల్‌కు చీడలా దాపురించాడు**

**డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్‌ను 25 వేల మెజారిటీతో గెలిపించాలి**

**మరిపెడ బహిరంగ సభలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి**

మహబూబాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : సర్పంచ్ నుంచి మంత్రి వరకు కాంగ్రెస్ ద్వారానే అనేక పదవులు అనుభవించి, స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్ దొరల పంచన చేరిన డీఎస్ రెడ్యానాయక్ కుటుంబ దందాలకు కాంగ్రెస్ ఓటుతో సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ విజయభేరి సభ ను మహబూబాబాద్ జిల్లా మరిపెడలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ చిన్న ఉ ద్యోగం కోసం సీనియర్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి వద్దకు వెళ్లిన రెడ్యానాయక్‌కు సర్పంచ్, సమితి ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, మంత్రి పదవులతో పాటు ఆ యన కూతురుకు కూడా పక్క నియోజకవర్గంలో ఎ మ్మెల్యేను చేస్తే కాంగ్రెస్ గుండెల మీద తన్ని దొరల పంచన చేరడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రెడ్యా కొడుకు బియ్యం దందా, భార్య ఇసుక దందా, కూతురు కమీషన్ల దందా కొనసాగిస్తూ ని యోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ధ్వజమెత్తారు. కేజీ టు పీజీ విద్యావకాశాలు కల్పిస్తున్నట్లు బీఆర్ఎస్ ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ డోర్నకల్ నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల లేకపోవడం రెడ్యా పనితీరుకు అద్దం పడుతోందన్నారు. ఈ ప్రాంత లంబాడీ బిడ్డలు చదువుకుంటే రాజకీయ చైతన్యంతో ప్రశ్నిస్తారని గిరిజనులను చదువుకు దూరం చేసేకుట్ర చేశారన్నారు. నాగార్జునసాగర్, కృష్ణనది జలాలు నియోజకవర్గం పక్క నుంచే వెళ్తున్నప్పటికి ఆ జలాలను ఇటు మళ్లించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. జలాలు మళ్లించి ఉంటే పాతికేళ్ల కిందటే డోర్నకల్ నియోజకవర్గమంతా సస్యశ్యామలం అయ్యేదన్నారు.

### రెడ్యానాయక్ కమీషన్ల దందా

కేసీఆర్ కుటుంబం దారిలోనే రెడ్యానాయక్ కుటుంబం కమీషన్ల దందా కొనసాగిస్తోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. పదేళ్లుగా ప్రజల మధ్యనే పోరాటం కొనసాగిస్తున్న డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్‌ను 25 వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ అల్లుడు మంత్రి హరీషరావు నోటి దురుసుతోనే రాష్ట్ర ప్రజానీకానికి అందాల్సిన రూ.5 వేల కోట్లపై చిలుకు రైతుబంధు నగదు రైతాంగానికి అందకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. 30న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి డాక్టర్ రాంచంద్రునాయక్‌కు ఓట్లువేసి గెలిపించాలని కోరారు. డోర్నకల్ టికెట్‌ను మాలోతు నెహ్రూనాయక్ ఆశించారని, కానీ, సోనియాగాంధీ రాంచంద్రునాయక్‌ను అభ్యర్థిగా ప్రకటించారని వెల్లడించారు.

## కాంగ్రెస్ హస్తం.. పేదల నేస్తం

### భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి(వాయిస్ టుడే ప్రతినిధి):- కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం అని భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గత 15,20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకునిగా, పనిచేస్తూ బోనగిరి నియోజకవర్గ ప్రజలకు తాను ఎంతో సేవ చేశానని, తనను గత అసెంబ్లీ ఎన్నికలలో సైతం ఆశీర్వదించారు కానీ, కొద్ది మేర ఓట్లతేడాతో ఓడిపోయినా కానీ, అసహనాన్ని గురి కాకుండా, ధైర్యాన్ని కోల్పోకుండా భువనగిరి ప్రజలతో వారితో మమేకమై ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నానన్నారు. భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి అవకాశం వచ్చిందని ఈసారి నాకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని, బోనగిరి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా భువనగిరి మండలంలోని పెంచికల్ పహాడ్, రామచంద్రపురం గ్రామాల్లో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందిగా కోరారు. రామచంద్రాపురం గ్రామ మాజీ సర్పంచ్ చింతల లక్ష్మమ్మ కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రామకృష్ణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ నిర్మాణం చేయిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వారంటీ ముగిసింది

### ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితం: జైరాం రమేశ్



కరీంనగర్ అర్బన్, వడ్డెపల్లి, నవంబరు 28 : ముఖ్యమంత్రి కేసీఆర్ వారంటీ ముగిసిందని, ఇక ఆయన ఫామ్‌హౌసకే పరిమితం అవుతారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ జైరాం రమేశ్ అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అధిష్ఠానం, మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు కరీంనగర్, హనుమకొండల్లో మంగళవారం వేర్వేరుగా నిర్వహించిన సమావేశాల్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా కూడా తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ రాష్ట్ర విభజన చేసిందని గుర్తు చేశారు. కానీ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్, ఆయన కుటుంబంలోని నలుగురికి మాత్రమే న్యాయం జరిగిందని తెలిపారు. హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాలకే అభివృద్ధిని పరిమితం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం మిగిలిన ప్రాంతాలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. దీంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని చెప్పారు. రాహుల్ గాంధీ పాదయాత్ర రాష్ట్ర ప్రజల్లో జోష్ నింపిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించారు. రైతుబంధు నిలిపివేయడం బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఆడిన నాటకమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది రోజుల్లోనే ప్రతీ రైతు ఖాతాలో 15 వేలు, కౌలు రైతులకు రూ.12వేలు జమ చేస్తామన్నారు.